ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 27.04.2025 | సంపుటి : 11 సంచిక : 278 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




### పహల్గాం దాడి చెత్త పని..

భారత్, పాక్‌ల మధ్య కశ్మీర్ విషయంలో చాలా ఏళ్లుగా గొడవ జరుగుతోంది

పరిష్కారం ఇరు దేశాల చేతుల్లోనే: ట్రంప్




# తటస్థ దర్యాప్తుకు సిద్ధం

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి: పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్

- భారత్ నుంచి ఎలాంటి చర్యనైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయమని వ్యాఖ్య

ఇస్లామాబాద్(జనంసాక్షి):జమ్ముూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన మిగతా 2లో..



## పాక్ మళ్లీ కవ్వింపులు..

- నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు
- దీటుగా స్పందిస్తున్న భారత సైన్యం
- ఉగ్రవాదుల రహస్య స్థావరం ధ్వంసం
- పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం
- మిలిటెంట్లకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్



శ్రీనగర్(జనంసాక్షి): పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతోంది. దాయాది సైన్యం వరుసగా రెండోరోజు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కవ్వింపులకు పాల్పడింది. నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో పాక్ కాల్పులు మిగతా 2లో..



# యువత రాజకీయాల్లోకి రావాలి

## విపక్షాలపై రాజకీయ కుట్రలు:రాహుల్ గాంధీ

విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం • మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు

*పాతతరం నాయకత్వం అంతరించి పోయింది. రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలి. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు ఎంతో మారిపోయాయి. ఆధునిక, సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయింది.*

*- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ*

- యువరక్తంతోనే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి
- భారత్ జోడో యాత్రలో ఎన్నో విషయాలు తెలిశాయి
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్

హైదరాబాద్(జనంసాక్షి):విద్వేషరాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మిగతా 2లో..



## విద్యా,వైద్యం,ఉద్యోగాల కల్పనే మా ప్రధాన ఎజెండా

- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన సాగిస్తున్నాం
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా పలు కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీని కోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు మిగతా 2లో..



# కర్రెగుట్టలో టెన్షన్ టెన్షన్

## కొనసాగుతున్న కూంబింగ్.. సమీప ప్రాంతాల్లో హైఅలర్ట్

చర్ల(జనంసాక్షి):తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.నిన్న చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భద్రత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట మిగతా 2లో..

### మావోయిస్టులతో చర్చలు జరపండి

కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి

కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి 2లో

## మళ్లీ అధికారంలోకొస్తాం

### బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

### కేసీఆర్ వల్లే ఇంత అభివృద్ధి: హరీశ్



వరంగల్(జనంసాక్షి): బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. మిగతా 2లో..

# కాళేశ్వరం పేరుతో భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారు



## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి చారిత్రాత్మకం

- ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్
- నాసిరకం పనులతో గత పాలకులు ప్రాజెక్టులను నాశనం చేశారు
- కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు వృథా ఖర్చు చేశారు
- మేడిగడ్డకే కాదు.. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకూ ప్రమాదం పొంచి ఉందని ఎన్‌డీఎస్‌ఏ తేల్చిచెప్పింది
- భారాస పదేళ్లలో సాధించలేనిది ఏడాదిన్నరలో సాధించాం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి): సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ మిగతా 2లో..

### కాళేశ్వరం నిర్మాణం తెలివిలేనిపని

ఆ ప్రాజెకు కథ త్వరలోనే అందరికీ తెలుస్తుంది

మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులు కూడా పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది

వాటిని నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది

మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా భారాస నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు

తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే ప్రాజెక్టును పక్కన పెట్టారు : మంత్రి కోమటిరెడ్డి 2లో

### కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలోని షేక్‌పేట ఆదిత్య టవర్స్‌లోని ఆయన నివాసంలో తెల్లవారుజాము నుంచి అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హరిరామ్ కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీగా ఉన్నారు. గజ్వేల్ ప్రాంత ఈఎన్సీగా పనిచేస్తున్నారు. మిగతా 2లో..

### గుజరాత్, మహారాష్ట్రలో వేలాది మంది అక్రమ వలసదారుల గుర్తింపు

1000 మంది అక్రమ వలసదారులు అదుపులోకి..!

400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు

వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు


2లో

# బహిష్కరణపై ట్రంప్ వెనక్కి




## వీసాలు/చట్టబద్ధ హోదా పునరుద్ధరణ

### అమెరికాలో విదేశీ విద్యార్థులకు భారీ ఉపశమనం

శాన్‌ఫ్రాన్సిస్కో(జనంసాక్షి): ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది.ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు.అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో మిగతా 2లో..

### ట్రంప్- జెలెన్‌స్కీ భేటీ

పోప్ ఫ్రాన్సిస్ అంతిమయాత్రలో ఇరు నేతల భేటీ

సానుకూలంగా సాగిన చర్చలు! 2లో

### ముంబయి దాడులతో నాకు సంబంధం లేదు

విచారణలో తహవ్వుర్ రాణా

న్యూయార్క్(జనంసాక్షి): అమెరికా నుంచి తీసుకొచ్చిన 26/11 ముంబయి ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా ప్రస్తుతం జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు.ఈ క్రమంలో ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఇటీవల అతడిని విచారించారు. ఈ విచారణకు అతడు సహకరించకుండా.. తప్పించుకునే మిగతా 9లో..




### ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు

# నిలిపివేత

నిపుణుల సూచనలతో అధికారుల నిర్ణయం

నాగర్ కర్నూలు(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన మిగతా 2లో..



### ఇరాన్ నౌకాశ్రయంలో భారీ పేలుడు

400 మందికి పైగా గాయాలు

టెహ్రాన్(జనంసాక్షి): ఇరాన్‌లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత నగరమైన బందర్ అబ్బాస్ సమీపంలోని రజేయీ నౌకాశ్రయంలో భారీ పేలుడు సంభవించింది. ఈ క్రమంలోనే ఘటనాస్థలంలో మంటలు చెలరేగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.ఈ ఘటనలో దాదాపు 406 మంది మిగతా 2లో..




# తటస్థ దర్యాప్తుకు సిద్ధం

దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు– భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు– ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

## పాక్ మళ్లీ కవ్వింపులు..



జరిపింది. దీన్ని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది.ఏప్రిల్ 25–26 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24–25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్‌ఓసీ వద్ద కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.పహల్గాం ఉగ్రదాడికి పాక్ సీమాంతర ఉగ్రవాదమే కారణమని భారత్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదంటున్న పాక్.. దీనిపై అంతర్జాతీయ విచారణ అవసరమని భావిస్తోందట. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయ దర్యాప్తునకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ మీడియాకు వెల్లడించారు.పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది.

ఉగ్రవాదుల రహస్య స్థావరం ధ్వంసం..

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి.ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు.. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్రపన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు.పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. నాటి నుంచి భద్రతా దళాలు వారి ఆచూకీ కోసం రాష్ట్రం అంతటా జల్లెడపడుతున్నారు. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

## పహల్గాం దాడి చెత్త పని..

**న్యూయార్క్(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఖండించారు. ఈసందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య కశ్మీర్ విషయంలో చాలా ఏళ్లుగా గొడవ జరుగుతోందన్నారు. అయితే, దాన్ని ఆ రెండు దేశాలే పరిష్కరించుకుంటాయని తెలిపారు.రోమ్ పర్యటనకు బయల్దేరిన ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా భారత్–పాక్ ఉద్రిక్తతలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. "ఆ రెండు దేశాలు నాకు చాలా దగ్గర. కశ్మీర్ విషయంలో భారత్, పాక్‌ల మధ్య చాలా ఏళ్లుగా ఘర్షణలు జరుగుతు న్నాయి. ఇక, తాజాగా పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి చెత్త పని. ముష్కరుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అయితే, ఏళ్లుగా నలుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను ఆ రెండు దేశాలే పరిష్కరించుకుంటాయి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 22న పహల్గాం సమీపంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి



మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు– వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు– రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్–2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచ 'వ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ ,భట్టి తదితరులు స్వాగతం పలికారు.

## విద్యా,వైద్యం,ఉద్యోగాల కల్పనే మా ప్రధాన ఎజెండా

రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు– రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం– వైవిద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతు న్నాయి. హెచ్‌ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు–కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు– రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు– ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు–బడులు తెచ్చాం.. మహిళలను కోటీ–శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు–కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నామన్నారు.

# కర్రెగుట్టలో టెన్షన్ టెన్షన్

అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు.నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## మావోయిస్టులతో చర్చలు జరపండి

**కర్రెగుట్ట కూంబింగ్ తక్షణం ఆపేయండి**
**కేంద్రానికి సిపిఐ నేత కూనంనేని వినతి**

**హైదరాబాద్(జనంసాక్షి):** శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదే పదే ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ ఛత్తీస్ ఘడ్ సరిహద్దులోని కర్రెగుట్టలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ నిలిపివేసి.. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టు–ముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణ హోమం చేయడం సరైన చర్య కాదని ఎమ్మెల్యే కూనంనేని అన్నారు.ఇక, అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతిచెందినట్లు అలాగే సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు సమాచారం

## కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు

కాళేశ్వరం అనుమతులు, రుణాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. హరిరామ్ భార్య అనిత నీటిపారుదల శాఖలో డిప్యూటీ ఈఎన్సీగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె వాలంతరి డైరెక్టర్ జనరల్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపేస్తే ఆ నదిలో రక్తం పారుతుంది

**భారత్‌పై విషం చిమ్మిన బిలావల్ భుట్టో హెచ్చరిక**

**ఇస్లామబాద్(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలోనే దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించింది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్నారు. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. కాగా.. అంతకుముందు పాక్ రక్షణ మంత్రి కూడా ఇదేతరహా ప్రేలాపనలు చేశారు. సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని మరో మంత్రి ఆరోపించారు. ఇక, మన దేశంపై విషం చిమ్ముతూ లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడిన వీడియో బయటికొచ్చింది. "కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది" అని హాఫీజ్ అందులో బెదిరింపులకు పాల్పడటం గమనార్హం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి.

# కాళేశ్వరం పేరుతో భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారు

విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ–టె–క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు– పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు– దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాళేశ్వరం నిర్మాణం తెలివిలేనిపని..


**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు."తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారు" అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరాన్ నౌకాశ్రయంలో భారీ పేలుడు..

గాయపడ్డారని నేషనల్ ఎమర్జెన్సీ ఆర్గనైజేషన్ ప్రతినిధి తెలిపినట్లు పేర్కొంది. ప్రమాదానికి గల కారణాలు ప్రస్తుతానికి తెలియరాలేదని అధికారులు చెప్పారు. అయితే, పోర్టులోని కంటెయినర్ల నుంచి పేలుడు సంభవించినట్లు భావిస్తున్నామని తెలిపారు.పేలుడు అనంతరం దట్టమైన పొగలు వెలువడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఘటనాస్థలం నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలో భవనాల అద్దాలు ధ్వంసమైనట్లు నెటిజన్లు చెబుతున్నారు. పేలుడు ధాటికి ఓ భవనం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా.. రజేయీ ఓడరేవులో ప్రధానంగా కంటెయినర్ల కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. ఏటా 80 మిలియన్ టన్నుల సరకు ఎగుమతి, దిగుమతి అవుతుంది.

## ట్రంప్- జెలెన్‌స్కీ భేటీ..

**వాటికన్ సిటీ (జనంసాక్షి):**వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు.అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ఇశీఆఖ్రీ ఎతీబఎజూ%) ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమయినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు..ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారు చర్చించినట్టు.. ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి.అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటి సారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ..ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్



స్పందిస్తూ..కార్యక్రమంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని..అంతకు మించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు.శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్ క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతి ఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

## బహిష్కరణపై ట్రంప్ వెనక్కి

187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు.తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్) డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొల గించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది.

## మళ్లీ అధికారంలోకొస్తాం: హరీశ్

వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు– పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె–ల్ల÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ– నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ– స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్,

## మిస్ వరల్డ్ అందాల పోటీలకు
# వ్యతిరేకంగా భారీ ర్యాలీ



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షజ) :** మే 10 నుంచి 31 వరకు హైదరాబాదులో జరుగనున్న 72వ ప్రపంచ సుందరి పోటీలకు వ్యతిరేకంగా మహిళాసంఘాలు గళమెత్తాయి. ఇందులో భాగంగా మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక సుందరయ్య పార్కు నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్డు మీదుగా ఇందిరాపార్కు వరకు భారీ ర్యాలీని నిర్వహించింది. అందాల పోటీలకు వ్యతిరేకంగా పలువురు నినదించారు. ఈ ర్యాలీలో పీవోడబ్ల్యూ, ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, పీవోడబ్ల్యూ స్త్రీ విముక్తి , చైతన్య మహిళా సంఘం, విరసం 2, ఏఐఎంఎస్ఎస్, ఏసీఎఫ్, కేఎన్ఎస్, పీఎన్ఎం, పీవైఎల్, పీడీఎస్‌యూ, కేఎన్‌పీఎస్, పీకేఎం, ఏఐఎస్ఎఫ్, బీఎస్పీ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐడీవైఓ, హెచ్‌డబ్ల్యూడబ్ల్యూఎఫ్, బీఎంఎస్ మొదలైన సంస్థలకు చెందిన వేలాది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిస్ వరల్డ్ సంస్థతో కలిసి నిర్వహించబోతున్న ఈ పోటీలు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ప్రభుత్వం చెపుతోందని, హైదరాబాదుకు ఉన్న చరిత్ర సంస్కృతి నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వేదిక చేసినట్లు చెపుతోందని, ఈ విధంగా తెలంగాణ చారిత్రక కళా సంస్కృతులు ప్రపంచానికి చాటి చెప్పడానికి ఇది మంచి అవకాశమని నిర్వాహకులు ఊదరకొడుతున్నారని తెలిపారు. దీనితో తెలంగాణలో పర్యాటక రంగం, చేనేత పరిశ్రమ, పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెంది, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని టూరిజం శాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ ప్రకటించారని, ఇప్పటికే 1996లో బెంగళూర్ లో, 2024లో ముంబైలో ప్రపంచసుందరి పోటీలను నిర్వహించారని సనాతన ధర్మ సంస్థాపకుడుగా చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహించడం అందులో భాగమా? స్త్రీల అంగాంగ ప్రదర్శననే సనాతన ధర్మమా? ఇది భారతదేశ సంస్కృతికి నిదర్శనమా? భారతదేశంలో నిర్వహించడం ఇది మూడోసారి అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు, స్త్రీల మానభంగాలు, నిరుద్యోగం లాంటి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి రావడం లేదా? ఉద్యోగులకు, పెన్షనర్ లకు సక్రమంగా జీతాలు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటూ ఈ పోటీల కొరకు వందల కోట్లు ఖర్చు పెట్టి వాటిని నిర్వహించడం వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకొని, రాజకీయ, బహుళజాతి వ్యాపార సంస్థల స్వప్రయోజనాలను తిప్పికొట్టాలంటూ పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ మహిళ ఆత్మగౌరవ పోరాటానికి స్ఫూర్తి. అంగాంగ ప్రదర్శనకు కాదు. అందాల పోటీలు వుమన్ ఎంపవర్మెంటుకు సంకేతం కాదని, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. మహిళలను వినియోగదారి వస్తువుగా మారుస్తున్న సామ్రాజ్యవాద విషసంస్కృతిని వ్యతిరేకించాలని, హైదరాబాదులో జరుగబోయే 72వ ప్రపంచసుందరి పోటీలకు వ్యతిరేకంగా తెలంగాణ మహిళా, సాంస్కృతిక, కళా, ప్రజా సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ
# వేగవంతం చేయాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరం, బల్దియా పరిధి 18 డివిజన్ క్రిస్టియన్ కాలనీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే తీరును క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హులేనా కదా అన్న విషయాన్ని భౌతికంగా పరిశీలించి, డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సమర్థంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి అత్యంత జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికావాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని, గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, కార్పొరేటర్ వస్కుల బాబు, ప్రత్యేక అధికారి రమేష్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోకల పలుకులు పుస్తకావిష్కరణ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, జెడి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హాల్లో పోకల చందర్ రచించిన 'పోకల పలుకులు' పుస్తకాన్ని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రసంగించారు. పోకల పలుకులు చదువుతున్న ప్రతి ఒక్కరికి జ్ఞానం కన్నా విజ్ఞానాన్ని అందజేస్తుందని, చెప్పడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ప్రతి మనిషికి జీవితంలోనూ జరుగుతున్న ప్రతి సంఘటనకు, ప్రతి క్షణానికి అర్థాన్ని పరమార్థాన్ని తెలియజేసేలా అన్ని వయసుల వారికి ఆలోచనలను రేకెత్తిస్తాయనడంలో సందేహం లేదని, ఆయన ఆలోచన, గొప్ప మనసు, తపన, ఎంతో అభినందనీయమని చెప్పి మాటలతో, పాటు 'పాట పాడి' ప్రేక్షకులను చప్పట్లు కొట్టేలా చేసి ఆయన ఉపన్యాసాన్ని ముగించారు. మరో అతిథి చైర్ పర్సన్ తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ కల్వ సుజాత గుప్తా, స్టేట్ అవొపా ప్రధాన కార్యదర్శి పోలా శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ క్రందికొండ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవికుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీనీల్ పోకల, అవొపా హైదరాబాద్ అధ్యక్షుడు రేణిగుంట్ల నమశివాయ, జనరల్ సెక్రెటరీ రవి గుప్తా, కోశాధికారి మాకంబ ద్రీనాథ్, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాసవి ఆర్ట్ థియేటర్ అధ్యక్షుడు, డాక్టర్ నీలా శ్రీధర్. కవి చిదంబరం తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సభను బహిష్కరించాలి

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, ఏప్రిల్26 (జనంసాక్షి) :** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు శనివారం వరంగల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను విధ్వంసం చేశారని ఆరోపించారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థికి మాజీ మంత్రి సన్మానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇంటర్ సిఈసి ప్రథమ సంవత్సరంలో 500మార్కులకుగాను 484 మార్కులు సాధించిన బిఆర్ఎస్ నాయకుడు జహంగీర్ కుమారుడు షేక్ నిషాద్‌ను మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి సన్మానించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, జహంగీర్, మంద రాము, తోట శ్రీను ఉన్నారు.

## పక్కింటి ఇల్లాలిపై కన్నేసి అత్యాచార యత్నం

- **ప్రతిఘటించడంతో హత్య...ఆపై ఆత్మహత్య**

**రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** సిరిసిల్ల జిల్లాలో దారుణ సంఘటన చోటుచేసుకుది. పక్కింటి మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడి.. ఆ తర్వాత హత్య చేసి చంపేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం.. జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో రేఖ అనే వివాహితను పక్కింట్లో ఉంటున్న శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేసి తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. రేఖ భర్త ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లాడు. మరోవైపు, శ్రీకాంత్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో చెల్లి అనే పిలిచే శ్రీకాంత్.. రేఖను ఇంట్లోకి వచ్చిన సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించడంతో కోడవలితో నరికి చంపాడు. తర్వాత భయంతో శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం కోసం రెండు మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో భారీగా పోలీసులు మోహరించారు.

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

- **తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్26 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం

- **భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




మల్హర్, ఏప్రిల్ 26(జనంసాక్షి) : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో శనివారం కొయ్యూరు రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్టం ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పిస్తామని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని,చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసర మైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.


## రజతోత్సవ సభతో చిగురించిన ఆశలు

- **కెసిఆర్ నాయకత్వంపై మళ్లీ ధైర్యం**
- **మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్, ఏప్రిల్26 (జనంసాక్షి) :** వరంగల్‌లో ఆదివారం నిర్వహించబోతున్న రజతోత్సవ సభతో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసీఆర్ తమకు అండగా ఉన్నారు అనే ధైర్యం మళ్ళీ ప్రజల్లో కలుగుతోంది.. కేసీఆర్ ప్రసంగం వినేందుకు లక్షలాదిగా రేపు వరంగల్ సభకు తరలి రానున్నారు.. ఇప్పటికే రజతోత్సవ సభకు అన్ని ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. కార్యకర్తలు, యువకులు రేపు సభ సజావుగా జరిగేందుకు వాలంటీ-ర్లుగా సేవలు అందిస్తున్నారు అని పేర్కొన్నారు. ఇక, రేపు తెలంగాణ భవన్ లో పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేటీ-ఆర్ గులాబీ జెండా ఎగుర వేస్తారు అని శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఇక, ఆ తర్వాత జలదృశ్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పాంజలి ఘటిస్తారు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ చెప్పే మాటలను సభకు వచ్చే వారు ఊరూరా తిరిగి ప్రచారం చేయాలి అని కోరారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఆగం చేస్తుంటే బాధ కలుగుతుంది అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.


# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతమా?

- **16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు**
- **ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్**



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు-పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ సాధనలో బిఆర్ఎస్ కీలకం



బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001 ఏప్రిల్ 27నా టిఆర్ఎస్ ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 3 ఆధారంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. తర్వాత ప్రస్తుత తెలంగాణలోని 10 జిల్లాలను పర్యటించారు. సమావేశాలు పెట్టారు. ఈ పర్యటన చాలా విస్తృతంగా జరిగింది నియామకాలు నిధులు నీళ్లు కారణంగా తెలంగాణకు జరిగిన ద్రోహం అన్యాయం బాగా ఎక్స్పోజ్ చేశారు. మరి ఆంధ్రప్రదేశ్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకులను ఎలా ఆంధ్రప్రభ ఆంధ్ర ప్రాంతం వారు నాశనం చేశారు అభివృద్ధికి దూరం పెట్టారు. సంక్షేమాన్ని పట్టించుకోలేదు ఆ విషయాల అన్నింటిని ప్రజల మధ్యకు తీసుకెళ్లారు కేసీఆర్ ప్రజలకు దగ్గర వెళ్లి వారిలో ఈ విషయాన్ని కనెక్ట్ అయ్యే విధంగా మాట్లాడే వారు పక్కా తెలంగాణ యాస భాష తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తోడు కావడం సలహాలు కలిసి రావడం వలన తెలంగాణ ఉన్న వారికి ఉద్యమానికి వచ్చింది లేదా సంఘాల జేఏసీతో సింగరేణి కుల సంఘాల జేఏసీ ఏర్పడింది. ఎక్కడికక్కడ విజయవాడలో పోరాటాలను ఎవరికి వారు ఢిల్లీలో దాదాపు అన్ని పార్టీల నాయకుల సంతకాలు సేకరించడంలో కేసీఆర్ విజయవంతమయ్యారు. తెలంగాణ జేఏసీకి చైర్మన్‌గా ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. తెలంగాణలోని పది జిల్లాలలో ఉద్యమం రకరకాల కార్యక్రమాలు తీసుకున్నది. ఇదే నేపథ్యంలో విద్యార్థుల యువకుల ఆధ్వర్యంలో తెలంగాణ కోసం పెరిగాయి. విజయవంతర విద్యావంతుల వేదిక సింగరేణి జేఏసీ విద్యార్థి యువజన జేసీలు కీలకపాత్రను ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆర్టీసీ జేఏసీ ఇలా మొత్తం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సకల జనుల సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. అంత ముందు కేసీఆర్ దీక్ష ఆమరణ దీక్ష ఆయన అరెస్టుతో మొత్తం తెలంగాణలో ఉద్యమం మరోసారి మరోసారి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇవ్వడానికి సిద్ధమైన మాయందని ప్రకటన కూడా చివరిది అయితే ఆంతర నాయకుల వల్ల ఏ ప్రకటన అయితే చేసింది ఆ ప్రకటనకు నిలబడి లేదు దీంతో సమ్మె చేయాల్సి వచ్చింది సింగరేణి కార్మికులు 44 రోజులు సమ్మె చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆర్టీసీ కార్మికులకు ఇందులో పాల్గొనాలి. హై స్కూల్స్ కూడా బంద్ చేసి పెద్ద ఎత్తన నిరసన తెలిపారు ఈ విధంగా వేలమంది అరెస్టు గురువారం జిల్లా పాలు కావడం సహజమైపోయింది. ఢిల్లీలో చిన్నది చివరికి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా తెలంగాణ ఉద్యోగంలో వీలొక పాత్ర వహించి ఉద్యమంలో కీలకపాత్ర వహించి రాజీనామా చేసే పరిస్థితి వచ్చింది. తెలంగాణ కోసం కేసీఆర్ సహా టిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పలుమా రులు రాజీనామాలు చేశారు ఎంపీ పదవి కూడా రాజీనామా చేశారు. నిజానికి కేసీఆర్ తర్వాత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిలో హరీష్ రావు ముందు వరసలో ఉన్నారు. అందరూ రాజీనామా చేసినప్పటికీ ఉద్యోగాన్ని ఉద్యమాన్ని సమన్వయ పరచడం హరీష్ రావు కీలక పాత్ర వహించారు. సింగరేణి కాంగ్రెస్ లో ఓపెన్ కాస్టవ్యతిరేకంగా పోరాటం చేశారు తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఏర్పాటు చేసిన అందులో కీలక పాత్ర పోషించిన ఆ సంఘం ఆ అధ్యక్షుడు కెంగేర ల మల్లయ్యది చాలా ప్రముఖ పాత్ర వహించ డం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో రాజ్యసభలో తెలంగా ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేయడం బిజెపి, సిపిఐ లాంటి పార్టీలు ఇతర అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పొత్తులో ఉన్న పార్టీలన్నీ మద్దతు ఇవ్వడం, జరిగింది 30కి పార్టీ మద్దతును కేసీఆర్, అప్పటి ఎంపీ వినోద్ కుమార్, విజయశాంతి, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ బతుకమ్మ లాంటి తన సాంస్కృతిక సాంప్ర దాయ కార్యక్రమాలతో ప్రజలను ఆకర్షించడం ప్రధాన పాత్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకంగా ఉన్నారు ప్రస్తుత ఎంపీ ఈటల రాజేందర్‌ను కూడా అసెంబ్లీలో అప్పటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాటలతో అవమానాలకు గురి చేశారు. మంత్రిగా కూడా పని చేసిన రాజేందర్‌ను ఇంతకన్న ఎక్కువ అవమానం కు గురిచేసి పార్టీ నుంచే కేసీఆర్ తీసేసారు. ఇలాంటి ఎన్నో అవమానాలు కీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యేలు అరవింద్ రెడ్డి నల్లాల ఓదెలు పట్ల తదితరుల పట్ల వ్యవహరించారు.

రెండు టర్మ్‌లు కేసీఆర్

2014 2018 సీఎం కేసీఆర్ ఉద్యమకారులను తన ప్రభుత్వానికి తన పార్టీకి దూరం పెట్టారు. మంత్రివర్గంలో కార్పొరేషన్ పదవుల్లో దూరం పెట్టారు. మొదట అధికారంలో ఉన్నప్పుడు కొంత బెటరే కానీ ఆ తర్వాత రెండో టైం లో వారం చాలా మార్పు వచ్చింది ప్రజల్ని కలవ కలవకపోవడం ఇంకా ఎన్నో రకాల వ్యవహారాలతో దూరం దూరం పెట్టారు దూరంగా ఉందా ఈ తొమ్మిదిఅధికారంలో ఆయన ప్రజల్ని కూడా కలవడం తగ్గింది. చాలామందిఉద్యమ కార్లకు టికెట్లు ఇవ్వలేదు దీంతో ఈసారి అసెంబ్లీ ఎన్నిక లలో ఓటు పాలయ్యారు అటు ఎంపీ ఎన్నికలలో ఒక సిటు రాలేదు. అహం పెరిగింది. మూడో సారి ఓటమి కి గురి కావడంలో, అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది చివరికి ఎన్నికలు అయిపోయాయి అయినా ఓటమిన కారణం ప్రజలే అంటారు ప్రజలు కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి అటు ఏఐసిసి నాయకుడు పార్లమెంట్‌లో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీలను నమ్మేవారు కాదని కెసిఆర్ కూడా అదే మాట అంటారు ఇదంతా కలిసి వచ్చి కాంగ్రెస్ పార్టీ గెలవడం జరిగిందని అంటారు. ఇప్పుడు కూడా ఈ ఓటమిని ఇలాగే చెప్తాను ఇప్పుడు ఈనెల 27న బిఆర్ఎస్ సభను ఏర్పాటు చేసినప్పటికీ ఇదే మాట అంటున్నారు ఏదేమైనా తెలంగాణ సాధించడంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడంలో చూపిన ధైర్యం సాహసం అలాగే ఇందుకోసం త్యాగధనులు చేసిన త్యాగాలను ఉద్యమకారుల పోరాటాలు ఎవరు మర్చిపోలేరు అలాగే తెలంగాణలో మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత చూపిన చొరవ ఆ పోరాటం ఆ సమన్వయం తెలంగాణలో చారిత్రాత్మకం దానిని ఎవరు మర్చిపోలేరు అయితే ఎందుకోసం పదేళ్లు భరించిన తెలంగాణ తానా స్థాయిగిరి ఎవరు మర్చిపోలేరు ఇప్పటికైనా ఆత్మ విమర్శలు చేసుకోవాల్సిన అవసరం టిఆర్ఎస్ పార్టీకి అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు మర్చిపోకూడదని తనలో మార్పు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నాను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా తన వ్యవహారంలో చాలా విషయాలు మార్చుకోవాల్సి అవసరం ఉంది. తెలంగాణ సాధించి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ సీఎం మాజీ కేంద్రమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూడా కొన్ని విషయాలను మర్చిపోకూడదు అప్పుడే ప్రజల్లో నిలిచిపోతారు. వారి గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతారు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# మతం మానవత్వాన్ని నేర్పాలి, మృగత్వాన్ని కాదు



మనిషి మానవత్వాన్ని మరిచి, "నా మతం", "నా కులం", "నా దేవుడు" అనే అహంకారపు గోడలతో తనను తాను ఖైదు చేసుకున్నంతకాలం, ఉగ్రదాడులే కాదు, అంతర్గత కొట్లాటలు, విద్వేషాలు, సంఘర్షణలు కూడా జరుగుతూనే ఉంటాయి. మత గ్రంథాలు విశాల దృక్పథాన్ని బోధిస్తుంటే, వాటిని పాక్షికంగా, మిడిమిడి జ్ఞానంతో అర్థం చేసుకునే వారు మానవత్వాన్ని మరిచి విద్వేష మార్గాన పడతున్నారు. నిజానికి అన్ని మతాల మూలసారం మానవత్వమే. మతాల పేర్లు వేరు కావచ్చు, పద్ధతులు భిన్నంగా ఉండవచ్చు, కానీ వాటి తుది లక్ష్యం శాంతి, ప్రేమ, సమానత్వమే.

పంచభూతాలు – భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం – ఈ సృష్టిలోని అన్ని జీవరాశులకు ఒకే విధంగా పనిచేస్తున్నప్పుడు, వాటిని సృష్టించిన భగవంతుడు మాత్రం ఎలా వేరు వేరు అవుతాడు?. మనుషులతో పాటు ఈ ప్రకృతిలో హాయిగా జీవిస్తున్న ఇతర జీవులు ఏ మతాన్ని పాటిస్తున్నాయి?, ఏ దేవుడిని పూజిస్తున్నాయి?. పంచభూతాలు కుల, మత, ప్రాంత, దేశాలకు అతీతంగా సమస్త జీవరాశులకు సమానంగా తమ సేవలను అందిస్తున్నాయి. అదే కదా పంచభూతాల నుండి మనుషులు తెలుసుకోవలసిన జీవన సూత్రం, పాటించవలసిన మానవత్వం. పంచభూతాల్లాగా భగవంతుడు కూడా అందరికి ఒక్కడేనన్న సత్యాన్ని అందరూ గ్రహించాలి. ఈ సత్యాన్ని అనుసరించినప్పుడు మనుషుల మధ్య ప్రేమ, సహనత, సహకారం సహజంగా పెరిగి మానవత్వం వికసిస్తుంది.

మతం మత్తులో మానవత్వాన్ని మరిచి మానవ మృగాల్లా తర్ఫీదు పొందిన కొంతమంది ఉగ్రవాదులు, 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీరులోని, పహల్ గ్రామ్ సమీపంలోని బైసారన్ లోయలో పర్యాటకులపై నిర్వహించిన పైశాచిక దాడిని, కేవలం కొంతమంది భారతీయులపై జరిగిన దాడిగా మాత్రమే చూడకూడదు, మొత్తం ప్రపంచ మానవత్వ విలువల పైన జరిగిన అనాగరిక దాడిగా ప్రపంచ దేశాలన్నీ చూడాలి. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవతావాదులందరూ తప్పక ఖండించాల్సిన అవసరం ఉంది. మనుషులను మానవత్వం లేని మృగాలుగా తయారు చేస్తున్న ఉగ్రవాద సంస్థలను సమర్థవంతంగా గుర్తించి, వాటిని మూలాలతో సహా నిర్మూలించగలిగినప్పుడే ఈ తీవ్రవాదాన్ని అణచివేయడం సాధ్యం. ఇది కేవలం దేశ భద్రతకు మాత్రమే కాదు, మన సార్వభౌమత్వానికి కూడా ఒక పెద్ద సవాల్.

ఈ ఘటనను కులం, మతం, ప్రాంతం అనే కోణాల్లో చూడకూడదు. ఇది అంతర్గతంగా మనలో మనం ఎద్దేవా చేసుకునే సందర్భం కాదు. ఉగ్రవాదం అనేది దేశ ప్రజలందరూ మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యతతో ఎదుర్కోవలసిన సమస్య. ఒక దాడి జరిగాక, కొన్ని రోజుల పాటు వార్తలలో ఆ ఘటన గర్జిస్తుంది. ఆపై అందరూ ఆ ఘటనను మర్చిపోతారు. ఈ పరిస్థితినే ఉగ్రవాదులు ఆశిస్తున్నారు. కానీ మనం మౌనంగా ఉంటే, మన శక్తిని వారికి రుచి చూపించకపోతే, మన భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ప్రతి ఒక్కరు జాగృతం కావాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు నిష్పక్షపాతంగా, విభేదాలు మరచి, సహృదయంతో కలిసికట్టుగా ఈ ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కొని నిర్మూలించవలసిన అవసరం ఉంది. త్వరలోనే మన భారత ప్రభుత్వం ఈ దాడికి బాధ్యులైన ఉగ్రవాదులను, వారికి తర్ఫీదిస్తున్న ఉగ్రవాద సంస్థలను పట్టుకుని, నిర్మూలించి, దేశ భద్రత వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని ఆశిద్దాం. మతం ఒక మార్గం మాత్రమే – గమ్యం మానవత్వమే.




ననుబోలు రాజశేఖర్,
హెచ్.ఓ.డి, అసోసియేట్ ప్రొఫెసర్,
ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,
శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల,
తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ నెంబర్స్: 9885739808,8330969808

## పరుల వశమై!!

సద్లపల్లె
భూ మండలంలో
వీడొక
అనుకరణల పుటక.
ఆత్మ విశ్వాసం లేని
కాల జ్ఞానం ఎరుగని
మురుగుడు నీటి
బుడగ.
ఏ మతం బుక్కో
కులం కార్డో
ప్రాంతాల కరపత్రమో
భాషల బ్యానరో
అందిస్తే చేతి కెవరో
దాన్నే తగిలించుకొని
ఆలోచన్ల నరం ఆపుచేసి
తలను తీసి ఆ
తట్టు(తాకట్టు) పెట్టి
పరుల వశమై
ఇతర్ల వస్తువై
తనకు తాను లుప్తమై
తరించి పోయే
తందాన తానగాడు!!



*పుస్తకాలు మానవాళి జ్ఞాన సంపదకు సజీవ సాక్ష్యాలు, ప్రపంచాన్ని అర్థం చేసుకునే గవాక్షాలు. తాళపత్ర గ్రంథాల నుండి డిజిటల్ యుగం వరకు, పుస్తకాలు భూత, భవిష్యత్, వర్తమానాలను అనుసంధానిస్తూ విజ్ఞానాన్ని నిక్షిప్తం చేస్తున్నాయి. చరిత్రను దాచుకున్న గుప్త నిధులైన పుస్తకాలు, 868 సిఈలో చైనాలో ప్రచురితమైన బౌద్ధ గ్రంథం "డైమండ్ సూత్ర" నుండి, 1450లో గూటెన్‌బర్గ్ ప్రింటింగ్ టెక్నాలజీ వరకు, విజ్ఞాన విస్తరణకు వారధులుగా నిలిచాయి. భారతదేశంలో షేక్ డీన్ మహమ్మద్ రచించిన "ట్రావెల్స్ ఆఫ్ డీన్ మహమ్మద్" వంటి ఆంగ్ల గ్రంథాలతో పుస్తక చరిత్ర సమృద్ధమైంది. కాలం మారినా, పుస్తకం విలువ చెక్కుచెదరక, జీవన గమనానికి దివిటీగా నిలుస్తోంది.*




# పుస్తకం..
## జీవన గమనానికి దివిటీ

పుస్తకాలు ప్రపంచానికి తెరిచి ఉంచిన గవాక్షాలు. పుస్తకాలు ఉత్తమ జీవన గమనానికి దివిటీలు. పుస్తకం లేని ఇల్లు ఆత్మ లేని శరీరం వంటిది. చిరిగిన చొక్కా అయినా ధరించు మంచి పుస్తకం కొనుక్కో. పుస్తకం హస్తభూషణం. ఇవన్నీ పుస్తకాల గురించి అనాదిగా పెద్దలు చెప్పిన సూక్తులు. కాలానుగుణంగా మార్పులు వచ్చినా పుస్తకం విలువ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. పూర్వకాలం నాటి తాళపత్ర గ్రంథాలు మొదలు, ఆధునిక డిజిటల్ పుస్తకాల దాకా అపార విజ్ఞానాన్ని నిక్షిప్తం చేసుకున్న పుస్తకాలు భూత ,భవిష్యత్, వర్తమానాలకు వారదుల్లాంటివి. చరిత్రను దాచుకున్న గుప్త నిధుల వంటివి. ప్రపంచంలోనే అతి పురాతన గ్రంథం బౌద్ధ గ్రంథమైన "డైమండ్ సూత్ర " చైనాలోని ట్యాంగ్ డైనాస్టీ కి చెందిన 868 సీఈ (కామన్ ఎరా) నాటిది. తొలి దశలో తాళపత్రాలపై లిఖించటం తో మొదలై చెక్క పలకల మీద అక్షరాలను లోతుగా చెక్కడంతో ప్రారంభమైన ప్రింటింగ్ టెక్నాలజీ1450లో జోహాన్స్ గూటెన్బర్గ్ చేత ప్రింటింగ్ గా అభివృద్ధి చెందిన పుస్తక ప్రచురణా చరిత్ర ఆసక్తికరమైనది. ప్రపంచం లో మొట్ట మొదటి ఇంగ్లీష్ పుస్తకం "ది హిస్టరీ ఆఫ్ ట్రాయ్ " రచయిత విలియం కాక్టన్ 1473 -74 లలో ప్రింట్ చేయబడినది. భారతదేశపు మొదటి ఆంగ్ల పుస్తకం "ట్రావెల్స్ ఆఫ్ డీన్ మహమ్మద్" రచయిత షేక్ డీన్ మహమ్మద్.

మొట్ట మొదటి భారతీయ నవల బంకించంద్ర చటర్జీ రాసిన "రాజ మోహన్స్ వైఫ్" (1864 ).

రామాయణ, మహాభారతా లను, వేదాలను మన దేశపు అత్యంత పురాతన గ్రంథాలుగా చెబుతారు కానీ అవి పుస్తక రూపంలో రచించినవి కాదు, కేవలం మౌఖికమైనవి. ఫ్రాన్సిస్ బేకన్ అనే ఆంగ్ల తత్వ వేత్త, రచయిత పుస్తకాల వలన మూడు రకాల ప్రయోజనాలు ఉంటాయని అంటారు. డిలైట్, ఆర్నమెంట్, అండ్ ఎబిలిటీ, ఆనందము, అలంకారము, సామర్థ్యము. ఫ్రాన్సిస్ బేకన్ తన "ఆఫ్ స్టడీస్ " అన్న వ్యాసంలో చదవడం మనిషిని పరిపూర్ణం చేస్తుందని, సంభాషణ సంసిద్ధుడిని, రచన ఖచ్చితమైన భావజాలాన్ని వ్యక్తపరుస్తుందని అంటాడు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో గ్రంథాలయ ఉద్యమం ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రంథాలయాల ద్వారా పుస్తక పఠనం, సాహిత్య సమావేశాలు, చర్చల ద్వారా చైతన్యవంతులైన ప్రజలు దేశ కాల పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి ఉపకరించాయి. పుస్తకాలు అనేక రకాలు పౌరాణిక గ్రంథాలు, విజ్ఞాన శాస్త్ర గ్రంథాలు, తత్వశాస్త్ర గ్రంథాలు, ప్రాచీన, ఆధునిక, పద్య, గద్య గ్రంథాలు, నవలలు, కథల పుస్తకాలు, మినీ కథలు, వ్యాసాలు, విమర్శలు, సమీక్షలు, జర్నల్స్, వార, మాస పత్రికలు, వార్తా పత్రికలు, ప్రపంచ గమనాన్ని సామాజిక స్వరూపాన్ని సమూలంగా మార్చిన విప్లవ సిద్ధాంతాలు, గమనాలు, విప్లవకారుల జీవన రేఖలు మొదలైనవి. పాఠకుల అభిరుచి మేరకు అన్ని సాహిత్య ప్రక్రియలోని పుస్తకాలను చదవవచ్చు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక డిజిటల్ బుక్స్ ద్వారా దేశ, విదేశాల సాహిత్యాన్ని చదివే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. చదివే వాళ్ళ సంఖ్య తగ్గిందని, మునుపటిలా పఠనాసక్తి ఉన్నవాళ్లు లేరని, నేటి యువత చదవటంపై శ్రద్ధ పెట్టడం లేదన్న విమర్శ ఉంది. చదవడం అన్నది వ్యాయామం లాగా ఒక అలవాటు. శరీర ఆరోగ్యం కొరకు వ్యాయామం ఎలా పిల్లలకు అలవాటు చేస్తామో, మానసిక వికాసం కొరకు పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలి. అభివృద్ధి చెందిన దేశాలలో చాలా చిన్న వయసులోనే ప్రాథమిక విద్యా స్థాయిలోనే పుస్తకాలు చదవడం అలవాటు చేస్తారు. చదవడం వలన విషయ పరిజ్ఞానం, ఆలోచన శక్తి లో మెరుగుదల, భాష పై పట్టు సాధించడానికి ఉపయోగపడుతుంది. దానివల్ల విద్యార్థులకు పై తరగతులలో పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం సులభం అవుతుంది. మన దేశంలో ప్రస్తుత కాలంలో టీవీలు, సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాక బాల బాలికలు, యువతలో పఠనాసక్తి తగ్గింది అనేది వాస్తవం. డిజిటల్ మీడియా ప్రభావం వారి మీద ఎంత తీవ్రంగా ఉందో కూడా మనకు తెలుస్తూనే ఉంది. డిజిటల్ మీడియా వలన ఎంత ప్రయోజనం ఉందో అంతకన్నా ఎక్కువ దుష్ప్రభావం కూడా ఉంది. వీటి నుండి పసివాళ్లను, యువతను రక్షించుకోవడానికి ప్రసార మాధ్యమాల మీద నియంత్రణ ఒకటే మార్గం. ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. ఎలిమెంటరీ స్కూల్ నుండి చదవడం పట్ల ఆసక్తి పెంచే విధంగా కథల పుస్తకాలను, బొమ్మలతో కూడిన పుస్తకాలను బహుమతులుగా ఇవ్వాలి. గ్రంథాలయాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి. పఠనా పోటీలను నిర్వహించాలి. పెద్దలు, తల్లిదండ్రులు, పిల్లలతో పాటుగా చదవడంలో పాలు పంచు కోవాలి. చదవడంలో భాగంగా దృశ్యాల ను ఊహించుకుంటూ తమ సృజన శక్తిని పెంచుకోవడాన్ని పిల్లలకు నేర్పించాలి. సరి కొత్త పుస్తకం ప్రపంచంలోకి దారులు వేయాలి.



జి.అనసూయ
పిఓడబ్ల్యు, రాష్ట్ర అధ్యక్షులు
9490128259

జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారి పోయాయి. గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలను నిలిపివేశాయి. పౌరులను తమ దేశాల నుండి మాతృ దేశాలకు పంపించివేసే చర్యలను చేపట్టాయి. ఇరుదేశాలు కఠిన సైనిక నియమ నిబంధనలను అనుసరిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ పాకిస్తాన్ మధ్య సైనిక చర్య జరగవచ్చు అనే ఊహాగానాలు కూడా చోటు చేసుకుంటు న్నాయి. అయితే, ఇరుదేశాల మధ్య ఆయుధ సంపత్తి, సైన్య పరంగా ఏ దేశము. ఏ స్థాయిలో శక్తివంతంగా ఉంది? అన్న సందేహాల మీద కూడా ఇరుదేశాల్లో ప్రజలలో ఒక చర్చ కార్యక్రమంగా మొదలైంది. "గ్లోబల్ ఫైర్ పవర్ 2025 " ఒక నివేదిక ను నిచ్చింది. దాని ప్రకారం సైనిక శక్తి జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉండగా పాకిస్తాన్ 12వ స్థానాని కే పరిమితమైంది. దీంతో ఆయుధ సంపత్తి విషయంలో పాకిస్తాన్ కంటే భారతదేశం ఎంత మెరుగైన పరిస్థితుల్లో ఉన్నట్టుగా ఈ గణాంక వివరాలు తెలుపుతున్నాయి.



# భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధమే సంభవిస్తే?
### ఇరుదేశాల సామర్థ్యాలపై సమగ్ర విశ్లేషణ

భారతదేశం మరియు పాకిస్తాన్, రెండు అణ్వస్త్ర శక్తులు కలిగిన ఇరుగు పొరుగు దేశాలు.వీటి మధ్యన యుద్ధ సంభవించటం అంటూ జరిగితే దక్షిణాసియాపై భారీ ఎత్తున ప్రభావం చూపుతుంది. 1947లో బ్రిటిష్ ఇండియా విభజన నుండి ఈ దేశాల మధ్య స్నేహం మరియు శత్రుత్వం యొక్క సంక్లిష్ట చరిత్ర కలిగి ఉంది. ఈ విభజన భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా, పాకిస్తాన్ ను ఇస్లామిక్ దేశంగా రూపొందించింది, జమ్మూ కాశ్మీర్ పై వివాదం తలెత్తడంతో తక్షణ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ వివాదం 1947-48, 1965, 1971లో మూడు పెద్ద యుద్ధాలకు మరియు 1999 కార్గిల్ సంఘర్షణకు దారితీసింది. అలాగే, అనేక చిన్న తాకిడులు కూడా జరిగాయి. 1971 యుద్ధం, తూర్పు పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ జన్మించడానికి కారణమై, భారతదేశానికి గణనీయ విజయాన్ని అందించింది. కానీ పరస్పర అవిశ్వాసాన్ని మరింత పెరిగేలా చేసింది. 1972 సిమ్లా ఒప్పందం,కాశ్మీర్‌లో నియంత్రణ రేఖ(ఎల్ ఓసీ) ని స్థాపించింది. మరియు 1999 లాహోర్ డిక్లరేషన్ ద్వైపాక్షిక చర్చల ద్వారా శాంతిని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. 1988 అణ్వస్త్ర సౌకర్యాలపై దాడి రహిత ఒప్పందం మరియు 2003 (ఎల్ ఓసీ ) వెంబడి కాల్పుల విరమణ ఉద్రిక్తత తగ్గించే దిశగా అడుగులు వేశాయి. అయితే 2020లో పాకిస్తాన్ 2,729 కాల్పుల విరమణ ఉల్లంఘనలు నమోదు చేసినట్లు నివేదికలు తెలిపాయి. 2019 పుల్వామా దాడి మరియు భారతదేశం బాలాకోట్ గగనతల దాడులు సంబంధాలను మరింతగా దిగజార్చాయి, పాకిస్తాన్ వాణిజ్యాన్ని నిలిపివేసి, 2019లో కాశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత దౌత్య సంబంధాలను తగ్గించింది. ఈ ఒప్పందాలు, సాంకేతికంగా ముఖ్యమైనవైనవి అయినప్పటికీ, కాశ్మీర్ వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి, సంబంధాలను అస్థిరంగా ఉంచాయి. సైనిక దృష్టిలో, భారతదేశం స్పష్టమైన ఆధిక్యతను కలిగి ఉంది. దాని సాయుధ దళాలు, ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉండి, 14.5 లక్షల మంది ఉన్నత స్థాయి అధికార సిబ్బంది, సైనికులు 51,37,550,రక్షణ బడ్జెట్ 6.8 లక్షల కోట్లు.

4,201యుద్ధ ట్యాంకులు, 2,229 విమానాలు, ఫైటర్ జెట్స్ 513,మరియు ఏరియల్ ట్యాంకర్స్-6, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్-6, హెలికాప్టర్లు 899, ఐఎన్ఎస్ విక్రమాదిత్యతో సహా నావికాదళాన్ని కలిగి ఉన్నాయి. అలాగే అణ్వస్త్ర క్షిపణులు 180, యుద్ధం నౌకలు 293, జలాంతర్గాములు 18, భారతదేశం యొక్క డాలర్లు 79 బిలియన్ రక్షణ బడ్జెట్ రూ.6.8 లక్షల కోట్లు,పాకిస్తాన్ యొక్క డాలర్లు 11 బిలియన్లను మించిపోతుంది, రాఫెల్ జెట్‌లు, డాలర్లు -400 క్షిపణి వ్యవస్థలు మరియు టి-90ఎస్ ట్యాంకుల వంటి అధునాతన ఆయుధాలలో పెట్టుబడులను సాధ్యం చేస్తుంది. పాకిస్తాన్, 6.53 లక్షల మంది సిబ్బంది, 2,627 ట్యాంకులు మరియు 1,399 విమానాలతో, ఫైటర్ జెట్స్ 328, ప్రపంచంలో 12వ స్థానంలో ఉంది. దాని వైమానిక దళం, చైనాతో కలిసి అభివృద్ధి చేసిన జే.ఎఫ్. -17 జెట్‌లతో సన్నద్ధమై ఉంది, దాని రక్షణ బడ్జెట్ 2.2.లక్షల కోట్లు. కానీ, ఇది తక్కువ స్థాయిలో రక్షణ ఆయుధాలు కలిగి ఉన్నట్లు సమాచారం అందుతుంది.పాకిస్తాన్ నావికాదళం 121 యుద్ధ నౌకలు, జలాంతర్గాములు 08 మాత్రమే కలిగి ఉంది. ఏరియల్ ట్యాంకర్స్‌కు సమానమైన క్యారియర్ సామర్థ్యాలను కలిగి లేదు. రెండు దేశాలు అణ్వాయుధ నిలువలను కలిగి ఉన్నాయిభారతదేశం 160-170 వార్‌హెడ్‌లతో మరియు పాకిస్తాన్ 170-180 వార్‌హెడ్‌లతోపే యుద్ధం యొక్క ప్రమాదాలను పెంచుతుంది. భారతదేశం యొక్క అణు త్రయం (భూమి, సముద్రం, గగనతల డెలివరీ) పాకిస్తాన్ కంటే బలమైనది, ఇది బాలిస్టిక్ క్షిపణులపై ఎక్కువగా ఆధారపడుతుంది. అయితే, పాకిస్తాన్ యొక్క యుద్ధ-పరీక్షిత సైన్యం మరియు అసమాన యుద్ధ వ్యూహాలు, మిలిటెంట్ గ్రూపులకు మద్దతు సహా, కాశ్మీర్ యొక్క కఠిన భూభాగంలో సాంప్రదాయ యుద్ధాన్ని దీర్ఘకాలం కొనసాగించగలవు.

ఆర్థికంగా, భారతదేశం యొక్క 4.2 ట్రిలియన్ డాలర్లు జిడిపి పాకిస్తాన్ యొక్క డాలర్లు 374 బిలియన్లను బాగా మించిపోతుంది, యుద్ధం యొక్క ఆర్థిక భారాన్ని భరించడానికి ఎక్కువ స్థితిస్థాపకతను అందిస్తుంది. గత యుద్ధాలు రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను ఒత్తిడికి గురిచేశాయి. 1971 యుద్ధం భారతదేశానికి సుమారు డాలర్లు 2 బిలియన్ (1971 డాలర్లలో) ఖర్చు అయింది, మరియు పాకిస్తాన్ తన నావికాదళంలో సగం, వైమానిక దళంలో నాలుగో వంతు, మరియు సైన్యంలో మూడో వంతు కోల్పోయింది, తూర్పు పాకిస్తాన్‌లో ఆర్థిక పతనంతో పాటు. కార్గిల్ సంఘర్షణ పాకిస్తాన్ యొక్క బలహీన ఆర్థిక వ్యవస్థను ఖాళీ చేసింది, 4,000 మంది సైనికులను కోల్పోవడం మరియు అంతర్జాతీయంగా ఒంటరిగా మిగిలిపోవడం జరిగింది. ఆధునిక యుద్ధం వినాశకరంగా ఉంటుంది. భారతదేశం యొక్క పెద్ద నిల్వలు దీర్ఘకాల యుద్ధాన్ని కొనసాగించగలవు, కానీ వాణిజ్యం మరియు పెట్టుబడులకు ఆటంకాలు దాని వృద్ధి దిశను దెబ్బతీస్తాయి. ఇప్పటికే ఐఎంఎఫ్ బెయిల్‌అవుట్‌లు మరియు బలహీనమైన కరెన్సీతో పాటు గ్రస్తమైన పాకిస్తాన్, ఆర్థిక పతనం ప్రమాదంలో ఉంది, ఒక నెల యుద్ధం కోసం రెండు వైపులా డాలర్లు 50 బిలియన్లకు పైగా ఖర్చు అవుతుంది, ఆయుధాలు, లాజిస్టిక్స్ మరియు మౌలిక సౌకర్యాల నష్టాన్ని కలుపుకొని. చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ ద్వారా పాకిస్తాన్ యొక్క చైనీస్ రుణాలపై ఆధారపడటం లోతుగా మారవచ్చు, గ్వాదర్ ఓడరేవు వంటి వ్యూహాత్మక ఆస్తులను వదులుకోవచ్చు.

నైతికంగా, భారతదేశం తన చర్యలను ప్రజాస్వామ్యాన్ని కాపాడడం మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం గా చిత్రీకరిస్తుంది, ఇది పాశ్చాత్య దేశాలతో సంనాదతి. పాకిస్తాన్ యొక్క కాశ్మీరీ స్వయంప్రతిపత్తి మద్దతు కథనం ముస్లిం దేశాలలో సానుభూతిని పొందుతుంది, కానీ లష్కర్-ఎ-తోయిబా వంటి గ్రూపులతో దాని ఆరోపిత సంబంధాలు అంతర్జాతీయ మద్దతును పరిమితం చేస్తాయి. 2025లో కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన దాడి, ఒక మిలిటెంట్ గ్రూపు బాధ్యత వహించడంతో, పాకిస్తాన్‌ను దౌత్యపరంగా మరింత ఒంటరిగా చేసింది.

దౌత్యపరంగా, భారతదేశం విస్తృత అంతర్జాతీయ మద్దతును కలిగి ఉంది. యునైటెడ్ స్టేట్స్, రష్యా, ఫ్రాన్స్, జపాన్‌లతో దాని వ్యూహాత్మక భాగస్వామ్యాలు అధునాతన సాంకేతికత మరియు గూఢచర్య సమాచారానికి యాక్సెస్‌ను అందిస్తాయి. చైనాను ఎదుర్కోవడానికి యు.ఎస్. భారతదేశాన్ని మద్దతు ఇస్తుంది, ఇండో-పసిఫిక్ వ్యూహంలో చూడవచ్చు, రష్యా భారతదేశ రక్షణ హార్డ్‌వేర్‌లో 60% సరఫరా చేస్తుంది. పాకిస్తాన్ ఎక్కువగా చైనాపై ఆధారపడుతుంది, ఇది ఆయుధాలు, ఆర్థిక సహాయం మరియు ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలిలో వీటో శక్తితో దౌత్య కవచాన్ని అందిస్తుంది. అయితే, చైనా మద్దతు వ్యావహారికమైనది, భారతదేశంతో దాని స్వంత ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా నేరుగా సైనిక ప్రమేయానికి విస్తరించే అవకాశం లేదు. సౌదీ అరేబియా మరియు టర్కీతో పాకిస్తాన్ యొక్క సంబంధాలు నైతిక మరియు ఆర్థిక మద్దతును అందిస్తాయి, కానీ ఇవి భారతదేశ యొక్క సంబంధాల కంటే తక్కువ బలమైనవి. ఒకప్పుడు పాకిస్తాన్ యొక్క కీలక సహచరుడైన యు.ఎస్., 2018లో సహాయం నిలిపివేయడంతో భారతదేశం వైపు మళ్లింది, పాకిస్తాన్ యొక్క ప్రభావాన్ని తగ్గించింది.

యుద్ధం యొక్క ఖర్చులు ఆర్థికానికి మించి విస్తరిస్తాయి. అణు యుద్ధం, ఎంత అసంభవమైనా, లక్షల మందిని చంపగలదు మరియు రెండు దేశాల భాగాలను నివాసయోగ్యం కానివిగా మార్చగలదు. సాంప్రదాయ యుద్ధం కూడా తీవ్రమవడం, ప్రపంచ శక్తులను లాగడం ప్రమాదం ఉంది. భారతదేశం యొక్క సైనిక మరియు ఆర్థిక ఆధిక్యత దీర్ఘకాల యుద్ధంలో విజయం సాధించగలదని సూచిస్తుంది, కానీ పాకిస్తాన్ యొక్క అణు సామర్థ్యం మరియు గెరిల్లా వ్యూహాలు గణనీయ నష్టాన్ని కలిగించగలవు. రెండు దేశాలు సిమ్లా ఒప్పందం మరియు లాహోర్ డిక్లరేషన్ వంటి ఒప్పందాలను ఉపయోగించి దౌత్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి, పరస్పర వినాశనాన్ని నివారించడానికి. ప్రపంచం శాంతిని కోరుతూ చూస్తోంది, ఇదే ఏకైక ఆచరణీయ మార్గం.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజేతోనే..

- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు.శనివారం నాడు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, చావ శంకర్, రాజేశ్వర్ రెడ్డి, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష్ణ, మహేష్, సుబ్బారావు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, కృష్ణ మూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవ కుమార్, విశాల్ యాదవ్, శివ కుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

# రైతులకు జవాబుదారీతనాన్ని పెంచేందుకే భూ భారతి



**బొంరాస్‌పేట దుద్యాల, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** ఆధారంతో కూడిన ఎలాంటి ధ్రువ పత్రం రైతులకు కలిగి ఉన్న అది ఒక ఆయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం దుద్యాల్ మండలాల్లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం కల్పించిందని, కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల,రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు.సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.జిల్లాలో 10 నెలల క్రితం 15వేల భూ సమస్యల దరఖాస్తులు ఉండే వని, ప్రస్తుతం 5 వేల దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని 3 మాసాల్లో రెవెన్యూ యంత్రాంగం ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ అధికారులను నియమించనున్నట్లు,ప్రజల సహకారంతో భూ సమస్యల పరిష్కారానికి నిబద్ధతో పని చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ కిషన్ నాయక్, ఎంపీడీవో మహేష్ కుమార్,వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**మొయినాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమీషనర్ ఖాజామోహిజుద్దీన్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో రోడుల మురుగు కాలువలను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై మురుగు నీరు ఉండడం చూసి ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా కార్మికులచే నిర్వహించాలని సూచించారు. రోడ్లపై చెత్త ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమం చేయాలన్నారు. వరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు కూడా సహకరించాలని పేర్కొన్నారు. ఇళ్లల్లోని చెత్తను చెత్త బుట్టల్లో వేసి చెత్త బండిలలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్టమర్లకు నాణ్యమైన సామాగ్రిని అందిస్తేనే గుర్తింపు



**మొయినాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** భవన, ఇతర నిర్మాణాలకు సంబందించి నాణ్యమైన నాణ్యమైన సామాగ్రిని అందించినప్పుడే మార్కెటికింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్రంలోని ఏసీసీ, అల్ట్రాటెక్, ప్రియా, ఇతర సిమెంట్ డిస్ట్రబ్యూటర్లు ఎండీ తస్వర్ అలీ, ఎండీ రియాజ్ అలీ, కంపనీ ప్రతినిధి మధుకర్ బాబులు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డు పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి రవి నూతనంగా న్యూ సిమెంట్, స్టీల్ తదితర భవన సామాగ్రి దుకాణాన్ని ఏర్పాటు చేయగా వారు శుక్రవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర శివారు రోజు రోజుకు వేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు తగ్గట్టు నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని వారికి నాణ్యమైన సామాగ్రిని అందిస్తే వ్యాపారం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మనకు కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. కస్టమర్లను అన్ని దేవుళు ్లగా చూసుకున్నప్పుడే మన వ్యాపారం సక్రమంగా నడుస్తదని కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యాపారం వైపు దృష్టిసారించి ఆర్థికంగా బలోపేతం కావాలని వారు తెలిపారు. భవన నిర్మాణంలో వాడే సిమెంట్ను నాణ్యతతో కూడిన సరుకును అందించడం తమ లక్ష్యమని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని ప్రజలు, కస్టమర్ల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. అందరూ ఆర్థికంగా ఎదిగి భవిష్యత్తు తరలకు మంచి మార్గనిర్దేశకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకుడు కుమ్మరి రవి కుమార్, నాయకులు కంజర్ల ప్రకాష్, ఆంధ్ర్యూ, రవియాదవ్. గున్నాల గోపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్, అశోక్ యాదవ్, షాబాద్ శ్యాంరావు, బాబు రావు, హిమాయత్ నగర్, చిలుకూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రహరీ గోడను పునర్నిర్మించాలి



**అల్వాల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** లోతుకుంట ఆల్వాల్ నర్తకి థియేటర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహ ప్రహరీ గోడను, మూడు రోజుల క్రితం అర్ధరాత్రి లారీ ఢీకొని ధ్వంసం చేసింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, ప్రహరీ గోడ ఇనుప చువ్వలు విరిగిపోయాయి. వెంటనే లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, ఈ విషయాన్ని కంటోన్మెంట్ అధికారులకు నివేదించారు. గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళామండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు గోడను తక్షణమే పునర్నిర్మించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. అదే సమయంలో, ఈ ప్రాంతంలో పెద్ద వాహనాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. గత ఆరు నెలల క్రితం ఇలాంటి ప్రమాదం జరగడంతో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ పర్యవేక్షణలో సీసీ కెమెరా ఆధారంగా బాధ్యులను గుర్తించి గోడను పునర్నిర్మించారు. ప్రస్తుత ఘటనలో కూడా లారీ యజమానిని పిలిపించి, ధ్వంసమైన గోడను తిరిగి నిర్మింపజేయాలని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సి.యల్. యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని వినతి



**చేర్యాల, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని కోరుతూ శనివారం చేర్యాలలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందే అశోక్ కు, కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము నర్సింగరావు లను కలిసి వికలాంగులకు చేర్యాలలో సామూహిక భవనం నిర్మించేంతవరకు పూర్తి మద్దతు తెలుపి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగ వేదిక సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు ఆరగొండ మల్లేశం, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, విహెచ్ పిఎస్ ఉమ్మడి వరంగల్ సీనియర్ నాయకుడు మోటం గణేష్, ఎన్ పిఆర్ డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు, ఎన్ పి ఆర్ డి ఇండియా చేర్యాల మండలం మహిళా అధ్యక్షురాలు మేకల అండాలు, చేర్యాల మండల అధ్యక్షుడు సింగారపు యాదగిరి, తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సభ్యుడు ఏ.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యాచారంలో కొవ్వొత్తుల ర్యాలీ




**యాచారం, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో వీర మరణం పొందిన పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ యాచారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గమ్ లో పాకిస్థాన్ ఉగ్రవాదులు టూరిస్ట్ ల పైన జరిపిన దాడులను ఖండిస్తూ అమాయకులైన యాత్రికులను చంపడము ఎంతో అమానుషమని ఇది హేయమైన పిరికి పంధలు చేసే చర్య అని ,ఉగ్ర ముకలపైనా కేంద్రము కఠినంగా వ్యవహరించాలని కేంద్ర భద్రత బలగాలను నిఘా వర్గాలను పెంచాలని కోరారు.

ఉగ్రవాదుల దాడులను ఎదుర్కోవడానికి మా కాంగ్రెస్ పార్టీ మద్దతు కేంద్ర ప్రభుత్వానికి ఉంటుందని ఇప్పటికే రాహుల్ గాంధీ తెలిజేసారన్నారు. పార్టీలకు కుల మతాలకు అతీతంగా ఐక్యకంగా ఉండి ఏ సమయములో దాడులు జరిగిన తిప్పికొట్టాలన్నారు . కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు ఉగ్ర దాడులను పునరావృతము కాకుండా అణిచివేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్, మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, చింతుల్ల మాజీ ఎంపీటీసీ భారతమ్మ ఈశ్వర్, చీర శేఖర్, నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రత కోసం కృషి




**జవహర్‌నగర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** దేశాన్ని దుఃఖానికి గురిచేసిన కాశ్మీర్ ఘటనపై గాఢ సంతాపం తెలియజేస్తూ, క్రాంతి కీస్ అకాడమీ గ్రూప్స్ వ్యవస్థాపకుడు పిఎస్ఆర్ క్రాంతి తన బాధ్యతను నిరూపించుకున్నారు. జాతీయ రక్షణ నిధి (నేషనల్ డిఫెన్స్ ఫండ్)కు రూ.11 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రతి పౌరుడిగా తగిన పాత్ర పోషించడం మన కర్తవ్యం. ఇది కేవలం కాశ్మీర్ పై దాడి మాత్రమే కాదు, భారతదేశం పై చేసిన దాడి. విరాళం ఇవ్వడం అంటే భద్రతాబలగాల పట్ల మన ప్రేమ, బాధ్యత, ఐక్యతను చాటడం" అని పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు గౌరవార్పణగా తనవంతు సహాయాన్ని అందించానని తెలిపారు. ప్రజలందరూ తమ సామర్థ్యం మేరకు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు మద్దతుగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, త్వరలో విద్యార్థులతో కలిసి దేశం కోసం ప్రత్యేక ప్రార్థన సభ, ఐక్యతా సంతకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ లావణ్య, ప్రిన్సిపాల్ కల్యాణి, సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మతం పేరుతో అమాయకులను చంపడం హేయమైన చర్య

- ఉగ్రవాదం నశించాలని పాకిస్తాన్ దిష్టి బొమ్మ దగ్ధం
- పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ్మ



**తలకొండపల్లి(ఆమనగల్), ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను ఖండిస్తూ ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులర్పిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి పాకిస్తాన్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా మాట్లాడుతూ..జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మృతుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించి మరణించిన వారికి శాంతి చేకూరాలని కోరారు.ఈ దాడి పాకిస్తాన్ మద్దతుతో పన్నిన కుట్రని వెంటనే ఉగ్రవాదులను మరియు ఉగ్రవాద సంస్థలను ఏరిపారేయాలన్నారు. పహల్గాం దాడిని కశ్మీర్‌లో భద్రతా వైఫల్యం వల్లే ఈ ఉగ్రవాద ఘటన జరిగిందన్నారు.దీని వెనుక ఎవరు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. కశ్మీర్‌లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని,ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఉగ్రదాడిలో పర్యాటకులను కాపాడే ప్రయత్నంలో భాగంగా ప్రాణత్యాగం చేసిన స్థానికుల పోరాటాన్ని గుర్తు చేశారు.పహల్గాం ఉగ్రవాద బాధితులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్,డీసీసీ ఉపాధ్యక్షులుశ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్,పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య,ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అశోక్,సేవా దల్ అధ్యక్షులు లక్ష్మయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు,టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్,ఇమ్రాన్,బోసు రవి,టౌన్ అధ్యక్షులు భానుకిరణ్,నాయకులు జాంగిర్ అలీ,చందోజి,మల్లేష్ గౌడ్, జాంగిర్ బాబా,అనిల్ యాదవ్,లక్ష్మణ్ నాయక్,ఎర్రోళ్ల శ్రీకాంత్,ఆకాష్ గౌడ్,సాయిరాం, సందీప్, రమేష్,దేవరశెట్టి మహేష్, రామకృష్ణ,రాజు నాయక్, శివ, నరేష్, శ్రీశైలం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అండర్ డ్రైనేజీ పనులు



**జిల్లేడ్ చౌదరిగుడా, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** జిల్లేడు చౌదర్ గూడా మండల కేంద్రంలో భారీగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు చాలివేంద్రపల్లి రాజు అధ్వర్యంలో మండల కేంద్రం అభివృద్ధి దిశగా అడుగులువేస్తుంది.ఈనిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాజరు అలీ చెంద్రబాబు ఇతరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
27 ఏప్రిల్ 2025

# పెండింగ్ భూ సమస్యలకు భూ భారతితో మోక్షం



**వెల్దండ, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని జాయింట్ కలెక్టర్ పి. అమరేందర్ అన్నారు. శనివారం వెల్దండ మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ పి.మహేందర్ మాట్లాడుతూగత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాసఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓలకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల ఎమ్మార్వో కార్తీక్ ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మణ్ దిశా కమిటీ చైర్మన్ మోతిలాల్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మరియు రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి



- తహసీల్దార్ వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

**తూప్రాన్, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాలుగు రోజులైనా నీటికి ఒక గింజ కొనుగోలు చేయడం లేదని అకాల వర్షాలకు రోడ్డుపై అరబోయిన ధాన్యం తడిసిపోయిందని తడిసిన బిజెపి తూప్రాన్ కోఆర్డినేటర్ మల్లేష్ మున్సిపల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తూప్రాన్‌లో నాలుగు రోజుల క్రితమే ప్రారంభమైన ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ఇప్పటికీ రైతుల నుండి కొనుగోలు ప్రారంభించకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తితో పాటు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కేంద్రం ప్రారంభించినట్లు ప్రకటించినప్పటికీ, నిన్నటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు జరగలేదు. వర్షం కారణంగా వరి తడవడంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యార అన్నారు. బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో చర్చించారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించార. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమెకు వివరించారు ప్రభుత్వం రైతుల కష్టాలను పూర్తిగా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భూమనగారి జానకిరామ్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సి.హెచ్. మల్లేష్ యాదవ్, తూప్రాన్ కోఆర్డినేటర్ నత్తి మల్లేష్, తూప్రాన్ ప్రభారీ సాయిబాబా, తాటి విఠల్ ,ఆర్.మహేష్ గౌడ్ ,స్ సిద్దిరాములు,వి నవీన్ మన్నె సాయి, మధుసూదన్,సాగరం రవి తదితర నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

# మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్




**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం,విద్యా, మెరుగైన మౌలిక వసతులు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అంగన్వాడీ టీచర్‌లకు ఆదేశించారు. శనివారం గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు,బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించి, మొబైల్ యాప్‌ను చెక్ చేశారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు, బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. పిల్లలను ఆంగ్లం అక్షరమాల, తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు.పిల్లలు బాగా చెప్పారు, వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు. పోషన్ ట్రాకర్,ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం,మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది నాటికి హజ్ హౌస్ నిర్మిస్తాం

- ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి




**నాగర్‌కర్నూల్ ఆర్సీ, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** పవిత్ర హజ్ యాత్రకు నాగర్ కర్నూల్ జిల్లా నుంచి వెళ్తున్న భక్తులు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాతో ప్రార్థించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు టీకాలు, శిక్షణ శిబిరాన్ని శనివారం స్థానిక రూబీ గార్డెన్ లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పవిత్ర హజ్ యాత్రకు క్షేమంగా వెళ్లి రావాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే భావం కలిగిందన్నారు. పవిత్ర హజ్ యాత్రలో నిష్టతో పాల్గొనాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హజ్ యాత్రికుల సౌకర్యార్థం వచ్చే ఏడాది నాటికి హజ్ సొసైటీ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రపోజల్స్ పంపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరు కావలసి ఉండగా హైదరాబాద్ లో రాహుల్ గాంధీ పర్యటన ఉండడంతో రాలేదని అన్నారు. ఎమ్మెల్యే సారధ్యంలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపడతామని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే వారు కచ్చితంగా టీకాలు వేసుకోవాలి అన్నారు. టీకాలు తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఆవశ్యకత ఆరోగ్య సమస్యల సమస్యలపై వివరించారు. ఆధ్యాత్మిక గురువులు హజ్ యాత్ర కు శిక్షణను అందించారు.హజ్ యాత్ర లో చేపట్టాల్సిన నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ వెంకట దాస్, ముస్లిం మత పెద్దలు, హజ్ సొసైటీ సభ్యులు, ముస్లిం సంఘాల బాధ్యులు మహ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సాదిఖ్ పాషా, షేఖ్ యాకూబ్ బావాజీర్, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, అబ్దుల్లా ఖాన్, హాఫీజ్, మహబూబ్ అలీ, షంషీర్ ఖాన్, ఫయాజ్ ఖాన్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ యూసుఫ్ గిలిమీ,మౌలాపీరా,సలీం, మహమ్మద్ ఎజాస్, షేక్ నూరుల్ హక్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రూబీ గార్డెన్ అధినేత మహమ్మద్ ముస్తాక్ అహ్మద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవినాయక్, డాక్టర్ వాణి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అక్బర్ నూరాని, డాక్టర్ నవీన్, డాక్టర్ నీరజ్ కుమార్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మహమ్మద్ ఫసి,హజ్ ఇన్స్పెక్టర్ మహబూబ్ పాషా, మాజీ ఎంపీపీ కోటయ్య యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు లతోపాటు ముస్లిం సంఘాల బాధ్యులు హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలననే కోరుకుంటున్న ప్రజలు

- మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో బిఆర్ఎస్ జెండా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట, రాఘవేంద్ర కాలనీ, గంగాపూర్ గ్రామంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జడ్చర్లలో ఒకరోజు ముందుగానే సంబరాలు ప్రారంభం అయ్యాయని, వరంగల్ సభ కనివిని ఎరుగని విధంగా జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత తొందరగా వ్యతిరేకత ఎదుర్కొంటుందని అనుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించలేక పోతుందన్నారు. ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వరంగల్ తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ రజోత్సవ పండుగ సందర్భంగా మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు వల్లూరు వీరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో కౌన్సిలర్ బుక్క మహేష్, జ్యోతి రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, ఇర్ఫాన్, రామ్మోహన్, కరాటే శ్రీను, కృష్ణారెడ్డి, సుధాకర్, వల్లూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షులు సలాం, కార్యదర్శి జబి, ఇంతియాజ్, నర్సింలు, సైదులు, లక్ష్మీ నర్సింహులు, కనకయ్య, శేఖర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం సొరంగంలో సహాయక చర్యలు నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యం



- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** శ్రీశైలం సొరంగంలో చిక్కుకొని ప్రాణాలొదిలిన ఆరుగురు కార్మికుల మృతదేహాలను బయటకు తీయకుండానే మూడు నెలలు సహాయక చర్యలు నిలిపేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన వనపర్తిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవగాహన, సమీక్ష లేకుండా హడావుడిగా పనులు మొదలుపెట్టి ఎనిమిది మంది ప్రాణాలు బలిగొన్నారని దుయ్యబట్టారు. కేవలం ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి 63 రోజుల తర్వాత మిగిలిన వారిని వదిలేసి చేతులెత్తేశారని,హెలికాప్టర్ లో తిరిగి, చేపలకూరలు తిని హంగామా చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి అధికారికంగా ఈ ప్రమాదం విషయంలో ఎందుకు ప్రకటన చేయడం లేదని ప్రశ్నించారు. మరణించిన వారి మృతదేహాలను అప్పగించకుండా కనీసం చివరి చూపుకు కూడా నోచుకోని దయనీయ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం సొరంగం ప్రమాదం సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**సదాశివపేట, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చోటు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు చోటు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసుకుపోయారన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు మళ్ళీ కేసీఆర్ నే కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సత్యం, కిష్టయ్య, అశోక్,మురళి, గ్రామ నాయకులు పాల్గొనారు.

# భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కారం

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం గట్టు మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్,నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, వారసత్వ భూములు, సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని,ఏదైనా సమస్య పరిష్కారా నికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు.ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్టుకు వెళ్లాల్సి 2వచ్చేదని,ఇప్పుడు భూభారతి చట్టం - 2025 ద్వారా రైతులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ,ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు.భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.గట్టు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, వాటిలో 90 శాతం సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు.గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు.అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూసమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గట్టు తహసీల్దార్ సలీముద్దీన్,ఎంపీడీఓ చెన్నయ్య,వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తరుగు తూకం పేరుతో ఇబ్బందిపెట్టొద్దు

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి
- నంగునూరు తహసీల్దార్ సరిత



**నంగునూరు, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** తరుగు, తూకం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని నంగునూరు తహసిల్దార్ సరిత సూచించారు. శనివారం నంగునూరు మండలంలోని మగ్దుంపూర్, నర్మెట గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వడ్లను తూకం వేసేటప్పుడు కచ్చితంగా 41 కిలోలకు తూకం వేయాలని ఆదేశించారు. తప్పని సరి పరిస్థితిలో మాత్రమే 41 కిలోల 50 గ్రాములకు మించరాదని చెప్పారు. అంతకంటే ఎక్కువ తూకం వేస్తే రైతులు నష్టపోతారని తెలిపారు. ఎక్కువ తూకం వేస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున తూకం వేయడాన్ని వేగవంతం చేసి కొనుగోళ్ళను పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, వీధి దీపాల సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పవన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**

ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరవేసేందుకు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కృషి చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు, శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో ఝాన్సీ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజల సంక్షేమం ప్రవేశపెట్టి ముందుకు వెళుతున్న తరుణంలో కావాలని, ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ తప్పుడు రాతలు రాస్తూ ప్రజల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు, ఇలాంటి కార్యక్రమాలను మన పార్టీ సోషల్ మీడియా సైనికులు అడ్డుకొని ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలన్నారు, కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా పరంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే విధంగా ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకుల గెలుపు కోసం మీవంతు కృషి చేయాలని మీరు కూడా అవకాశాలను వినియోగం చుకోవాలన్నారు. ఆ దిశగా అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గూడ రవీందర్ గౌడ్, అన్ని గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు చేయకూడదు

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఏటూరునాగారం, ఏప్రిల్ 26(జనంసాక్షి)**



ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎల్టిఆర్, 1/70 గిరిజన చట్టాలు వర్తిస్తాయి. ఏజెన్సీలో గిరిజననేతరులకు పట్టాలు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. 1970 వరకు గిరిజన చట్టాలు వర్తిస్తాయి అన్నారు. అసైన్డ్ భూమి అమ్మకం. కొనుగోలు చేయకూడదన్నారు. వారసులకు మాత్రమే పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇనాం భూములు ఓ ఆర్ సి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ ఐటిడిఏ కార్యాలయం సమావేశం మందిరంలో ఏటూరునాగారం తాసిల్దార్ జగదీశ్వర్ అధ్యక్షతన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాహుల్. ఎంపిఓ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల కిరణ్, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు ముస్లింల సానుభూతి

**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26(జనం సాక్షి):**



మహబూబాబాద్ లోని మునిసిపాలిటి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఉమర్ ఫారుఖీ మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన హిందూ, క్రిస్టియన్, ముస్లిం సోదరుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని మహబూబాబాద్ ముస్లింలు తెలియజేస్తూ ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముఫ్తీ అలంగీర్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి కులము, మతం అంటూ ఉండదని, హింసకాండే దానికి ప్రధానమని, కాశ్మీర్లో చనిపోయిన వాళ్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కాదని, మానవులని మానవత్వం ఉన్న వాళ్ళందరూ ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి అన్నారు. దేశంలోని ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అడ్డుకోవాలని, శాంతితో, సహనంతో మెలగాలని దేశ ముస్లిం లందరికీ పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్, ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జాకీర్, ఖాన్ ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ సత్తార్, నిజాం, హకీమ్, అబ్దుల్ రహీం, మఖ్బూల్ బ్రదర్, సలీం, సాజిద్, జావీద్, నజీర్, అలీం, ఆర్టిస్ట్ బాబా, ఆబిద్, కలీం,పాషా, ఫయాజ్, పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన మిస్ ఇండియా

**ములుగు/వెంకటాపూర్, ఏప్రిల్26 (జనంసాక్షి)**



: వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం సాయంత్రం మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ,మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు పుష్పగుచ్చాలు అందజేసి వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు హరిష్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించగా శిల్పకలను చూసి ఆశ్చర్యపోయారు. సరిగమలు నీటిలో తేలియాడ ఇటుకలు చిన్న రంధ్రాలను చూసి ఆనందించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ ఉపాధ్యాయులన్నీ మరో సారి సందర్శించాలని పూర్తిగా చూడలేకపోయాను మరోసారి సందర్శించి రామప్ప గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు వారి వెంట తహసిల్దార్ గిరిబాబు ఎస్ఐ సతీష్ టూరిజం, పోలీస్, పురావస్తు, రెవెన్యూ శాఖ దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు

# పెహల్గాం మృతులకు

## ఉపాధి హామీ కూలీల ఘన నివాళి




**చెన్నారావుపేట, ఏప్రిల్ 26(జనం సాక్షి)**

: పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన మృతులకు శాంతి చేకూరాలని ఉపాధి కూలీలు ఘనంగా నివాళులర్పించారు. శనివారం మండలంలోని సూర్యాపేట తండా గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశం వద్ద కూలీలు జాతీయ జెండాలు చేత బూని మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఉగ్రవాదుల దాడులను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దారావత్ కిషన్, డీలర్ రఘు, ఉపాధి కూలీలు మోతిలాల్, స్వామి, రవి, దేవేందర్, కళ్యాణ్, వెంకటేష్, చంటి, కిషన్, బాలు, తుల్చ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలి



## విఎన్ఆర్ ఫౌండేషన్ వారి స్విమ్మింగ్ క్యాంపును సందర్శించిన విఎన్ఆర్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

: విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ క్యాంపును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సందర్శించారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేసి క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించే టువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లారీ, రెండు బైకులు ఢీ

## ముగ్గురు మృతి





**నర్సాపూర్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల ప్రధాన రోడ్డు చిన్నచింతకుంట టర్నింగ్ వద్ద శనివారం రాత్రి 7 గంటల సమయంలో లారీ రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో గోపి ఇద్దరు చిన్నారులు ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం... కౌడిపల్లి మండలం వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన మాల గోపి, భార్య పూజ, కుమారుడు లోకేష్, గోపి వదిన కూతురుతో కలిసి మోటార్ సైకిల్ పై శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి వెళ్తున్న సందర్భంలో, మెదక్ నర్సాపూర్ ప్రధాన రోడ్డు టర్నింగ్ చిన్న చింతకుంట వద్ద రెండు బైకులు లారీ ఢీకొనడంతో బైకుపై వెళ్తున్న వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన, గోపి,
కుమారుడు లోకేష్, గోమారం గ్రామానికి చెందిన వదిన కూతురు సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ సంఘటనపై ఎస్ఐని వివరణ కోరగా ఇంకా పూర్తి వివరాలు తెలియలేదని ఎస్ఐ బి.లింగం తెలిపారు.

# యాడ్జేసుకో బతుకు యాడ్జేసుకో..



**ఎల్కతుర్తి (భీమదేవరపల్లి) ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

వరంగల్ జిల్లాలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ప్రాంగణంలో జేపీ రావ్ రచించిన ఎవడురా ఎవడురా యాడ్జేసుకో బతుకు యాడ్జేసుకో సీడీని శనివారం మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్,ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవిందర్ రావులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల నాగరాజుయాదవ్ ,శ్రీనాథ్ గౌడ్ మధుసూదన్ రెడ్డి,అజయ్ గౌడ్ సంపత్ గౌడ్, రాజంజనేయులు, గౌడ్,సాయి,అజయ్ పాల్గొన్నారు.

# ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలి



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 26(జనంసాక్షి)** : ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలని సిడిఎం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సిడిఎంఏ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి సూచనలు చేశారు. జీడబ్ల్యూఎంసి నుండి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. సిడిఎంఏ మాట్లాడుతూ 5% రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్)ను ఆయా మున్సిపాలిటీ ల పన్ను లక్ష్యం లో 45 శాతం సాధించాలని,రిబేట్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ఈ ఎర్లీ బర్డ్ పథకం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయా మున్సిపాలిటీ లకు సంబంధించిన వార్షిక గణాంకాలు ఈ నెల 30లోగా సమర్పించాలని సిడిఎంఏ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం

## 30 గుడిసెలకు పైగా దగ్ధం



**రంగారెడ్డి (జనంసాక్షి)** : హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. కాలనీ సమీపంలో పేదలు వేసుకున్న గుడిసెల్లో అగ్నికీలలు ఎగిసిపడుతున్నాయి. మంటలు వ్యాపించి ఇప్పటికే 30కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. కొన్ని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# అనుమతి లేని స్కానింగ్ మిషన్

## సీజ్ చేసిన ఆరోగ్య శాఖ అధికారి

**గోదావరిఖని, జనంసాక్షి:**

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి గోదావరిఖని లక్ష్మీ నగర్ లో గల శ్రీ మమత హాస్పిటల్ లో శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో అల్ట్రాసోమ్ స్కాన్ మెషిన్ , డాక్టర్ ఆర్ జె స్వాతి గైనకాలజిస్ట్ చాంబర్లో గుర్తించడం జరిగినది. స్కానింగ్ మిషన్ కు పి. సి .పి. ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ లేదు. మొదట స్కానింగ్ మిషన్ లేదని ఆసుపత్రి సిబ్బంది బుకాయించారు. చూపించు మనగా బాత్రూములు ఇతరత్రా రూములు చూపించారు చివరికి గైనకాలజీ డాక్టర్ ఛాంబర్ లో స్కానింగ్ మిషన్ గుర్తించడం జరిగినది. కాగా స్థానిక ఎమ్మార్వో సిబ్బంది, స్థానిక పోలీస్ శాఖ ద్వారా సంయుక్తంగా పరిశీలించడం జరిగింది. దీన్ని రిజిస్ట్రేషన్ లేకుండా చట్ట విరుద్ధంగా 2023 సంవత్సరం నుండి నడుపుచున్నట్టుగా గుర్తించడం జరిగినది. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ చేయడం లేదా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం పి.సి.పి.ఎన్ డి. టి. యాక్టును ఉల్లంఘించడం తో చట్ట ప్రకారం ఈ స్కానింగ్ మిషను సీజ్ చేసి సంబంధిత ఆసుపత్రి పై కేసు నమోదు చేయడం జరిగింది.

# పాక్ పౌరులకు హైదరాబాద్ పోలీసుల నోటీసులు

**హైదరాబాద్ (జనంసాక్షి)**

హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్న నలుగురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని వారిని హెచ్చరించారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఈ మేరకు నోటీసులు ఇచ్చారు. పహల్గామ్‌లో టెర్రరిస్టుల దాడి నేపథ్యంలో వివిధ వీసాలతో భారత్‌లో ఉంటున్న పాకిస్థానీయులను పంపించేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థాన్ దేశస్తులు ఉన్నారని గుర్తించారు. వారిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాలతో ఉన్న వారికి ఇవాళ హైదరాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

# మస్కిటో కాయిల్ పొగతో ఊపిరాడక బాలుడు మృతి

## మరో బాలిక నీలోఫర్‌లో చికిత్స

**హైదరాబాద్:(జనంసాక్షి)**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో విషాద ఘటన జరిగింది. దోమలు ఎక్కువగా ఉండడంతో ఇంట్లో పరుపు మీద దోమల కాయిల్ పెట్టి పడుకున్నారు. అయితే ఆ దోమల కాయిల్ దురదృష్టవశాత్తూ కిందపడడంతో పరుపుకి అంటుకోవడంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. ఊపిరాడక రెహమాన్(4) అనే బాలుడు మృతి చెందాడు. మరో బాలిక ఫాతిమా (5) పరిస్థితి విషమంగా ఉంది. బాలికను నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దోమల కాయిల్స్, ఇతర మందులకు కొత్తలో కాస్త ఫలితం ఉంటు–న్న ఆ తర్వాత వీటికి అవి అలవాటు– పడిపోతున్నాయి. దీంతో ఎన్ని దోమల మందులు వాడినా ఫలితం ఉండటం లేదు. దోమల నివారణకు వాడే కాయిల్స్, స్ప్రేలు, లిక్విడ్స్, రెపెల్లెంట్స్ ఏదైనా సరే.. పిల్లలు గదిలో లేనప్పుడే వాడాలి. ఒకవేళ పిల్లలు ఇంట్లో ఉంటే గదిలో పెడితే వారికి అనారోగ్యం తప్పదు. దీని వల్ల దోమలు లోపలికి రాకుండా ఉంటాయి. పరుపు దగ్గర పెట్టడం వల్ల ఎంత ఘోరం జరిగిందో ఈ ఘటన చెప్పకనే చెప్పింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
27 ఏప్రిల్ 2025

# మోఖ మీద ఉన్న రైతుల కోసమే భూ భారతి

• నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏఎస్పీ మౌనిక



**గుడిపల్లి/పి.ఏ.పల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా గుడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో రికార్డులలో తప్పులు జరిగితే సరి చేసుకునేందుకు అవకాశం లేదని,భూ భారతిలో సరిచేసుకోవచ్చని తెలిపారు.రైతులు ఎంతవరకు,ఏ భూమి మీద మోఖాపై ఉన్నారో అదే శాశ్వతం అన్నారు.జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారులతోపాటు,లైసెన్స్డ్ సర్వేయర్లను ప్రభుత్వం నియమించనుందని తెలిపారు.రైతులు సహకరించాలని కోరారు.భూ భారతి చట్టంలో భూముల సమస్యల పరిష్కారానికి ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని,అధికారులు భూముల సర్వే కోసం వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వారికున్న భూములను చూపించాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల పై ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనకు ప్రతి 200 మంది లబ్ధిదారులకు ఒక గజిటెడ్ అధికారిని నియమించామని,వారు పారదర్శకంగా విచారణ చేసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ భూ భారతితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.గతంలో భూ సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని,అలా కాకుండా భూ భారతిలో తహసిల్దార్ వద్దనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.దేవరకొండ అడిషనల్ ఏ ఎస్పి మౌనిక మాట్లాడుతూ ధరణిలో భూ హద్దుల వివాదాలు ఉండేవని,భూ భారతిలో అలాంటి వివాదాలకు అవకాశం లేదని,రాష్ట్ర ప్రభుత్వం సర్వే కోసం కొత్త సర్వేయర్లను నియమించనుందని,ఎవరైనా భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకునేందుకు ప్రతి గ్రామానికి ఒక పోలీసు అధికారి ఉన్నారని,అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి,గుడిపల్లి తహసిల్దార్ మధు హాసిని,మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

• చేయూత సేవలు మహాద్భుతం
• ఎంపీడీవో జములా రెడ్డి



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల అభివృద్ధి అధికారి జములా రెడ్డి ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. శనివారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు గ్రామపంచాయతీల పారిశుద్ధ కార్మికులకు ఇన్సూరెన్స్ పట్టాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని పంచాయతీ కార్యాలయాల్లో మొరంపల్లి బంజర్ చేయూత ట్రస్ట్ వారు సౌజన్యంతో పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ లు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. గత ఏడాదిన్నర కాలంలో చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్య, వైద్య రంగాలలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడుతూ ఆర్థిక సహాయం అందించడం వాటితో పాటు నిరుపేద కుటుంబాలలో ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా చేయూత ట్రస్ట్ నుంచి చేపట్టడం మానవత్వానికి మారుపేరుగా చేయూత ట్రస్టు నిలబడటం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలన్నారు. నిరుపేద నిరుద్యోగుల కోసం త్వరలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి కోచింగ్‌కు అవసరమైన విలువైన డిక్షనరీలు గ్రంథాలయంలో అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని చేయూత ట్రస్ట్ తో పాటు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ కూడా గత 11 సంవత్సరాల నుండి విశేష సేవలు అందిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిందని వారు గుర్తు చేశారు. అభాగ్యులకు అండగా మూరంపల్లి బంజర్ లో ఉన్న ట్రస్టులు పనిచేయటం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లాలో మొదటి స్థానం మొరంపల్లి బంజరు గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ముందుండటం తో మండల అభివృద్ధి అధికారి జమల రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవానికి ట్రస్ట్ బృందం శాలువా కప్పి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, పినపాక పంచాయతీ కార్యదర్శి విజయ్, చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి, చేయూత ట్రస్టు గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, చైయూత ట్రస్టు సభ్యులు కిషన్, శనగ మల్లేశ్వరరావు, బాలు, వెంకటరామిరెడ్డి, ఆదిరెడ్డి, నాగిరెడ్డి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో ఎగసిపడిన మంటలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ఎంటి ఖాళీ స్థలం ఇప్పుడు అడవిగా మారింది. ఇట్టి అడవిలో అక్రమంగా డంపింగ్ చేయడం వలన గుట్టలు గుట్టలుగా వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఈ అగ్ని ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. అక్రమ డంపింగ్ ను ఆపడానికి హెచ్ఎంటి సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ డంపింగ్ చేసేవారిని అరికట్టడంలో వారు విఫలమవుతున్నారు. శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదానికి సమీపంలో 133 కె వి ట్రాన్స్ఫార్మర్ ఉంది. మంటలు అదుపులోకి రాకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లుగా స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ అటవీ ప్రాంతంలో పలు ఆకృత్యాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా హెచ్ఎంటి ఖాళీ స్థలాన్ని చదును చేసి అక్రమ డంపింగ్ లను అరికట్ట వలసిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బంట్వారం బీఆర్ఎస్‌లో చేరికలు

• కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** బంట్వారం మండలం పరిధిలోని సల్బత్తాపూర్, మద్వాపూర్ గ్రామాలకు చెందిన బీఎస్పీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్, అభిలాష్, మల్లయ్య, శ్రీశైలం, గణేష్, నవీన్, శ్రీశైలం, అజయ్ మహేందర్‌లు మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అడగకముందే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్ సారుకు దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన మరియు ప్రజా సంక్షేమం అస్తవ్యస్తంగా మారాయని అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్, నాయకులు అశోక్, ప్రవీణ్, గోరేమియా, నర్సింలు, వీరేశం, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీపై వస్తున్న అక్రమాలపై విచారణ జరపాలి

• సొసైటీ చైర్మన్ మంద నాగులు



**కొల్చారం, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** జిల్లాలోని కొల్చారం మండలం చిన్న ఘనపూర్ సహకార సంఘంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై జిల్లా అధికారులు వెంటనే విచారణ జరపాలని సహకార సంఘం చైర్మన్ మందనాగులు డిమాండ్ చేశారు. సహకార సంఘం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం వైస్ చైర్మన్ పిల్లెల రాజా గౌడ్, పాలకవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ చిన్నఘనపూర్ సహకార సంఘంలో గతంలో సీఈవోగా పనిచేసిన వ్యక్తి హైకోర్టు ఆర్డర్ కాపీతో గత వారం రోజులుగా సొసైటీ కార్యాలయానికి వచ్చి రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. కోర్టు ఆర్డర్ కాపీ తో విధులకు హాజరు కావడం సరికాదని, జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత వ్యక్తికి ఆర్డర్ కాపీ ఇచ్చిన తర్వాతే విధులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ విషయంలో స్పందించాలని మూడుసార్లు డిసిఓకు, జిల్లా కలెక్టర్కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సహకార సంఘంలో వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీలో రూ. 8.18 లక్షలు గోల్మాల్ జరిగినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని, ఈ ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ రాజా గౌడ్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికం సాయం



**తాండూరు, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మృతునికి కుటుంబానికి బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ అర్థిక చేయుతనం దించారు.శనివారం తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామానికి చెందిన భయమొల్ల చిన్న బసప్ప మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ తన అనుచరుల ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యాచారంలో కొవ్వొత్తుల ర్యాలీ



**యాచారం, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో వీర మరణం పొందిన పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ యాచారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గమ్ లో పాకిస్థాన్ ఉగ్రవాదులు టూరిస్ట్‌ల పైన జరిపిన దాడులను ఖండిస్తూ అమాయకులైన యాత్రికులను చంపడము ఎంతో అమానుషమని ఇది హేయమైన పిరికి పంధలు చేసే చర్య అని, ఉగ్ర ముకలపైనా కేంద్రము కఠినంగా వ్యవహరించాలని కేంద్ర భద్రత బలగాలను నిఘా వర్గాలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ , రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్ ,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు గౌరిగే హరికిషన్ , మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి ,చింతుల్ల మాజీ ఎంపీటీసీ భారతమ్మ ఈశ్వర్, చీర శేఖర్, నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నర్రే శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి మల్లన్న జాతర ఉత్సవం



**మోమిన్‌పేట, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి జాతర ఉత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం బీరప్ప కామ రాతి మల్లన్న దేవాలయంలో మైలలు తొలగించే కార్యక్రమం నిర్వహించారు శనివారం మల్లన్న బోనాలు గ్రామంలో విధులగుంట ఊరేగింపు నిర్వహించి గ్రామ శివారులోని బీరప్ప కామరాతి మల్లన్న దేవాలయానికి చేరుకున్నారు మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలు బోనాల ఊరేగింపులు పాల్గొన్నారు బోనాల నైవేద్యం తర్వాత అన్నదాన కార్యక్రమం బీరప్ప కామరాతి మల్లన్న దేవుని హరికథను ఒగ్గు పూజారులు వినిపించారు అనంతరం గంగకు పోవుట కార్యక్రమంతో నీటి జాతర ఉత్సవం శ్రీ మల్లికార్జున గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మోమిన్ పేట పిఎసిఎస్ చైర్మన్ బంద విష్ణు వర్ధన్ రెడ్డి మండల ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శ్రీ మల్లికార్జున గొల్ల కురుమల సంఘం నాయకులు కృష్ణ యాదవ్ రమేష్ యాదవ్ నాయకత్వంలో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప కామరాజు మల్లన్న జాతరోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** పహల్గాంలో అమాయకులను పొట్టన పెట్టుకున్న తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శిల్పవెంచర్ కాలనీ వాసులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం శిల్పా వెంచర్ లో గల సంజీవిని హనుమాన్ దేవాలయం వద్ద కాలనీవాసులందరూ కలిసి పహల్గాం దాడిలో మృతి చెందిన వారికి అశ్రునివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రదాడి పట్ల తమ నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్రం శాంతి మంత్రం వీడి పాకిస్థాన్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు రవికొండలు, శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే..

• సిపిఐ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిలుకూరు, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని పాత చిలుకూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో గ్రామ శాఖల మహాసభను కస్తూరి అప్పారావు ఫంక్షన్ హాల్ లో కట్టెకోల నాగేశ్వరరావు, బాలెబోయిన రాంబాబుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను స్వాతంత్ర్య సమరయోధులు సి.పి.ఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోని పాలకవర్గాలు కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తూ పేద ప్రజల పొట్ట కొడుతున్నాయని ఆరోపించారు. పేద ప్రజల పక్షాన మాట్లాడేది , పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. పేద వర్గాలకు సంబంధించిన నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ బడా కార్పొరేట్ వర్గాలకు సంబంధించిన వ్యక్తుల లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. పాలకవర్గాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కింది స్థాయిలోని పేదలకు అందుతున్నాయా లేదా అని కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత ఏప్రిల్ మరియు మే నెలలో జరగనున్న మండలం, జిల్లా, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో తెలంగాణ సాయుధ పోరాట సమయంలో అష్టాంగ మహాసభ జరుపుకున్న ఈ చిలుకూరు గడ్డమీద ఎర్ర జెండా నిత్యం రెపరెపలాడాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కొత్త చిలుకూరు మరియు పాత చిలుకూరు కు సంబంధించిన నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త చిలుకూరు మరియు పాత చిలుకూరు గ్రామ కార్యదర్శులుగా షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు మరియు 35 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి కొండ కోటయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, ముక్కా లక్ష్మీనారాయణ, కోడారు శ్రీనివాసరావు, మండవ అచ్చయ్య, సుల్తాని వెంకటేశ్వర్లు, బాలెబోయిన రవి, పూల వాసు, సిరాపురపు శ్రీను, మాదారపు లక్ష్మయ్య, మాచర్ల వెంకటి, కడారు మధు, మండవ వెంకటి, మాదాసు మేరీ, కస్తూరి సైదులు, పుట్టపాక అంజయ్య, షేక్ హుస్సేన్, పోలె బోయిన గంగాధర్, వడ్డేపల్లి కోటేష్, కస్తూరి సత్యం, పిల్లుట్ల కనకయ్య, జిల్లా శ్రీను, మల్లెపంగు ఉపేందర్, మాదాసు ప్రశాంత్, మాదారపు కొండలు, అనంతుల రాము, తదితరులు, పాల్గొన్నారు.

# ధరణి లోపాలను సవరించి తీసుకొచ్చిందే భూభారతి చట్టం

• జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్లు, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** ధరణి చట్టంలో లోపాలను సవరించి పెండింగ్లో ఉన్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి తీసుకువచ్చిందే భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం అమల్లో భాగంగా శనివారం కనగల్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి హాజరై కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టాన్ని రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే రైతులు సంతృప్తితో వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. భూభారతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధరణిలోని సమస్యల ను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్నిఎలాంటి అవినీతికి తప్పకుండా తావు లేకుండా తూచా తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూములను సర్వే చేసిన తర్వాత ముటేషన్, చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వం భూమి కూడా మాయం కాకుండా కాపాడుతామన్నారు . కాస్తు (కబ్జా) మీద ఉన్న రైతులకు హక్కు కల్పించడమే భూభారతి ఉద్దేశమని అందువలన రైతులు వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలను కలిగి ఉండడమే కాక కాస్తుపై ఉండాలని కోరారు . ధరణి పోర్టల్ లో అనుభవదారిని కాలం లేదని, భూభారతిలో 4 వ సెక్షన్లు లో అనుభవ దారుని కాలం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ధరణిలో ఎలాంటి పొరపాట్లు జరిగినట్లయితే సవరణ చేసే అధికారం ఆర్డీవోకు గాని కలెక్టర్ గాని అవకాశం లేదని, భూభారతి చట్టంలో మాత్రం వాటిని సవరించే అధికారం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఆ వెసులుబాటు ఉందన్నారు. భూ సేకరణ ద్వారా సేకరించిన భూములను ఎంజాయ్మెంట్ సర్వేను తప్పనిసరిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో రైతులు ధరణిలో ఉన్న లోపాలను మాట్లాడుతుండగా వారి బాధలను సావధానంగా విన్నారు.ఆర్డిఓ అశోక్ రెడ్డి, భూభారతి చట్టం ప్రాముఖ్యతను వివరించారు ఈ సమావేశంలో తహసీల్దార్ బి పద్మ, మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి మార్కెట్ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, గోల్డ్ జగాల్ రెడ్డి, మెరుగు శివయ్య, బోగారి రాంబాబు, ఎంపీ ఓ కే సుమలత, గిర్దావర్లు సునీత, మరి యాదగిరి, ఏపీవో సుధాకర్, ఏపీ ఎం హరి మండల పార్టీ అధ్యక్షులు అనుపు రెడ్డి, బిక్షం యాదవ్, సిహెచ్ వెంకన్న, ఎండి హాఫీజ్, రెవెన్యూ, సీనియర్ అసిస్టెంట్ విగ్నేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది,వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు వివిధ హోదాలో ఉన్న ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

# విపణి




## ఆ బ్యాంకు భళా.. ఈ బ్యాంకు డీలా..

ప్రైవేటు రంగ డీసీబీ బ్యాంక్ మార్చితో అంతమైన త్రైమాసికంలో మెరుగైన పనితీరు చూపించింది. లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 14 శాతం పెరిగి రూ.177 కోట్లకు చేరుకుంది.క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.156 కోట్లుగానే ఉండడం గమనార్హం. మొత్తం ఆదాయం రూ.1,581 కోట్ల నుంచి రూ.1,961 కోట్లకు వృద్ధి చెందింది. బ్యాంక్ స్థూల నిరర్థక రుణ ఆస్తులు (ఎన్‌పీఏలు) 2.99 శాతంగా నమోదయ్యాయి.క్రితం ఏడాది ఇదే త్రైమాసికం చివరికి ఇవి 3.23 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పీఏలు పెద్దగా మార్పు లేకుండా 1.12 శాతానికి పరిమితమయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇవి 1.11 శాతంగా ఉన్నాయి. వాటాదారుల వద్దనున్న ప్రతి షేరుకు రూ.1.35 చొప్పున డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఏజీఎం) వాటాదారులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది.ప్రైవేటు రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో (2024-25 క్యూ4) గణనీయంగా (76 శాతం) తగ్గిపోయింది.ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఏజీఎం) వాటాదారులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది.ప్రైవేటు రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో (2024-25 క్యూ4) గణనీయంగా (76 శాతం) తగ్గిపోయింది. రూ.89 కోట్ల లాభం నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.364 కోట్లుగా ఉండగా, 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.47 కోట్లుగా ఉండడం గమనార్హం. నికర వడ్డీ ఆదాయం 2 శాతం తగ్గి రూ.1,563 కోట్లుగా నమోదైంది. రుణాల్లో 7 శాతం వృద్ధి కనిపించింది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు (మొండి బకాయిలు, ఇతర అవసరాలకు) కేటాయింపులు రూ.785 కోట్లకు పెరిగిపోవడం లాభాలకు కోత పెట్టింది.క్రితం ఏడాది ఇదే క్వార్టర్‌లో ఇవి రూ.414 కోట్లుగానే ఉన్నాయి. నికర వడ్డీ మార్జిన్ 5.45 శాతం నుంచి 4.89 శాతానికి తగ్గింది. బ్యాంకు రుణ ఆస్తుల నాణ్యతను గమనిస్తే.. స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 2.6 శాతంగా నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇవి 2.65 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పీఏలు సైతం 0.74 శాతం నుంచి 0.29 శాతానికి తగ్గాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.695 కోట్ల లాభం నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,168 కోట్లుగా ఉంది.

# ఫ్యాట్ బాయ్ పానెల్

## వాట్సప్ యూజర్లే లక్ష్యంగా కొత్త రకం మోసం!

దేశంలోని వాట్సప్ వినియోగదారులపై 'ఫ్యాట్ బాయ్ పానెల్' అనే కొత్త మాల్వేర్ దాడి చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది 2.5 కోట్లకు పైగా ఆండ్రాయిడ్ పరికరాలను ప్రమాదంలోకి నెడుతోందని చెబుతున్నారు.వాట్సప్‌లో షేర్ అయ్యే ఫేక్ బ్యాంకింగ్ యాప్స్ ద్వారా యూజర్ల బ్యాంక్ అకౌంట్ల నుంచి నేరుగా డబ్బులు దొంగిలించేందుకు ఈ మాల్వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. దీన్ని గతంలో కంటే అధునాతన సైబర్ మోసంగా నిపుణులు చెబుతున్నారు. ఇది భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలను పోలి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వివరాలను పరిశీలిస్తే, ధారశివ్ అనే ప్రాంతానికి చెందిన 44 ఏళ్ల డెయిరీ వ్యాపారికి బ్యాంకు అధికారిగా నటిస్తూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. వెంటనే బ్యాంక్ యాప్‌ను అప్‌డేట్ చేయకపోతే ఆ వ్యక్తి అకౌంట్ బ్లాక్ అవుతుందని పేర్కొన్నాడు. భయాందోళనకు గురైన ఆ వ్యక్తి వాట్సప్ ద్వారా పంపిన బ్యాంకింగ్ యాప్ లింక్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి అనుమతించాడు. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన కొద్ది నిమిషాల్లోనే 26 అనధికారిక లావాదేవీల నుంచి అకౌంట్ బ్యాలెన్స్ దొంగలించారు. అయితే మోసగాళ్లు వాట్సప్‌లో పంపుతున్న లింక్‌లో ఫ్యాట్ బాయ్ పానెల్ ఉందని నిపుణులు చెబుతున్నారు. సైబర్ సెక్యూరిటీ సంస్థ జింపిరియం తెలిపిన వివరాల ప్రకారం ఫ్యాట్ బాయ్ ప్యానెల్ అనేది మొబైల్ ఫస్ట్ బ్యాంకింగ్ ట్రోజన్‌గా పని చేస్తుంది. ఇది దాదాపు 900 నకిలీ యాప్‌లలో దాగి ఉందని కనుగొన్నారు. ఎక్కువగా ఏపీకే ఫైల్స్ ద్వారానే ఇది వ్యాపిస్తుంది. గూగుల్ అధికారిక ప్లే స్టోర్‌లో కాకుండా నేరుగా



ప్రత్యేక ఫైల్ ద్వారానే దీన్ని ఇన్‌స్టాల్ చేయిస్తారు. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాల్వేర్ గూగుల్ ప్లే ప్రొటెక్ట్‌ను నిలిపివేస్తుంది. ఎస్ఎంఎస్‌లను సొంతంగా చదవడానికి అనుమతిని పొందుతుంది. ఓటీపీలను (వన్-టైమ్ పాస్ వర్డ్లు) అడ్డుకుంటుంది. దాంతో యూజర్ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బును ఇతర ఖాతాల్లోకి బదిలీ చేయడానికి వీలవుతుంది. తక్కువ స్థాయిలో పనిచేసే పాత మాల్వేర్ మాదిరిగా కాకుండా ఫ్యాట్ బాయ్ ప్యానెల్ చాలా సమన్వయంతో ఉంటుంది.. ఇది సెంట్రల్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా పని చే?స్తుంది. ఈ మాల్వేర్ బహుళ వెర్షన్లను ఏక కాలంలో నిర్వహిస్తుంది. దీన్ని కట్టడి చేయడం కష్టతరం. ఇది ఇప్పటికే 25 మిలియన్లకు పైగా పరికరాల నుంచి డేటాను సేకరించిందని జింపిరియం చీఫ్ సైంటిస్ట్ తెలిపారు. ఇది నిరంతరం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. సాంప్రదాయ భద్రతా సాధనాలతో దీన్ని గుర్తించడం కష్టమని తెలిపారు.

### ఎలా రక్షించుకోవాలి?

యాప్‌లను ప్లేస్టోర్ నుంచి కాకుండా ఇతర మార్గాల ద్వారా డౌన్‌లోడ్ చేయవద్దు. అధికారిక గూగుల్ ప్లే స్టోర్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవాలి.ఆటోమేటిక్ స్కానింగ్ కోసం గూగుల్ ప్లే ప్రొటెక్ట్ ఎనేబుల్ చేసుకోవాలి.రియల్ టైమ్ ప్రొటెక్షన్‌తో కూడిన లైసెన్స్ వర్షన్ మొబైల్ సెక్యూరిటీ యాప్‌ను ఉపయోగించాలి.ముఖ్యంగా వాట్సప్‌లో తెలియని లింక్‌ను క్లిక్ చేయకూడదు.అప్లికేషన్ పర్మిషన్లను జాగ్రత్తగా సమీక్షించాలి. పూర్తిగా అవసరమైతే తప్ప ఎస్ఎంఎస్ లేదా కాల్ యాక్సెస్ ఓకే చేయవద్దు.

## ధోనీ కంపెనీలో 200 మందికి లేఆఫ్స్

పాత కార్ల కొనుగోలు, అమ్మకానికి వేదికగా ఉన్న 'కార్స్ 24' సంస్థ ఇటీవల 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాలను పునర్నిర్మించడానికి ఉద్దేశించిన చర్యల్లో భాగంగా ఈ తొలగింపులు జరిగాయని సంస్థ సహ వ్యవస్థాపకులు, సీఈఓ విక్రమ్ చోప్రా ఉద్యోగులకు అంతర్గత నోట్‌లో స్పష్టం చేశారు.ఈ తొలగింపులు నిరంతర లేఆఫ్స్ ప్రక్రియకు ప్రారంభం కాదని, కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యాలకు అవసరమైన చర్యగా ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కార్స్24 సంస్థలో ప్రముఖ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి వాటాలుండడం గమనార్హం.కార్స్24 మరింత కఠినమైన విధానాన్ని అనుసరిస్తూ నియామకాల ?ప్రక్రియ చేపడుతుందని చోప్రా నొక్కి చెప్పారు. ప్రస్తుత లేఆఫ్స్ కంపెనీ వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులను సర్దుబాటు చేసేందుకు తోడ్పడుతాయని తెలిపారు. కార్స్ 24 కొత్త వ్యాపార విభాగాలకు విస్తరిస్తున్న సమయంలో ఈ తొలగింపులు జరిగాయి. కంపెనీ తన ప్లాట్‌ఫామ్ సామర్థ్యాలను పెంచడానికి, ఆటోమోటివ్ కమ్యూనిటీని బలోపేతం చేయడానికి దేశపు అతిపెద్ద ఆటోమోటివ్ ఫోరమ్ 'టీమ్-బీహెచ్‌పీ'ని ఇటీవల కొనుగోలు చేసింది. అదనంగా, కార్స్ 24 వాహన మరమ్మతులు, ఫైనాన్సింగ్, బీమాతో సహా కొత్త కార్ల అమ్మకాలు, అనుబంధ సేవల కోసం ఆన్‌లైన్ సర్వీసులను ప్రారంభించింది.కార్స్ 24 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.498 కోట్ల నికర నష్టాన్ని నివేదించింది. ఇది వ్యూహాత్మక సర్దుబాట్ల అవసరాన్ని ఎత్తిచూపింది. యూనిట్ల అమ్మకాలు, సగటు అమ్మకపు ధరల పెరుగుదలతో కంపెనీ నిర్వహణ ఆదాయం 25 శాతం పెరిగింది

## రిటైర్ అవుతున్నారా?



ఆరుపదుల వయసులో రిటైర్ అవ్వాలంటే భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ఎంత కార్పస్ కావాలో తెలుసా? పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రూపాయి విలువ తగ్గడం, ఖర్చులు పెరగడం..వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ సార్థక్ అహూజా ఇటీవల లింక్డ్ఇన్ పోస్ట్‌లో అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రిటైర్‌మెంట్ ప్లాన్‌కు సరిపడా డబ్బుకు సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే అంచనాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు.'ఈ రోజు ఇండియాలో రిటైర్ కావడానికి ఎంత డబ్బు అవసరమో తెలిస్తే షాక్ అవుతారు. దేశంలో చాలా రిటైర్మెంట్ పోర్ట్‌ఫోలియోలు ఈక్విటీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోనే ఉంటున్నాయి. కొందరు దీన్ని తొందరగా క్యాష్ చేసుకునేందుకు వీలుగా ఈక్విటీ, డెట్ ఫండ్స్‌ల్లోకి మళ్లిసున్నారు. ఈక్విటీ నుంచి 12-14 శాతం, డెట్ నుంచి 5-7 శాతం కలిపి ఏడాదికి 10% మిశ్రమ రాబడిని అంచనా వేస్తున్నారు. క్రమంగా పన్నులు, ద్రవ్యోల్బణం పెరుగుతున్నాయి. రిటైర్మెంట్ సమయంలో పెట్టుబడి ఆదాయంపై 20 శాతం పన్ను విధించడం, ద్రవ్యోల్బణం ఏటా మరో 6 శాతం ఉంటుండడంతో వాస్తవ రాబడులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. రిటైర్మెంట్ ఫండ్‌పై కేవలం 2% నికర రియల్ రిటర్న్ మాత్రమే వస్తుంది' అని చెప్పారు.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 4.05 | వరంగల్ ₹ 4.07

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹ 90,020 (22 క్యారెట్లు) | ₹ 98,210 (24 క్యారెట్లు)

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,11,900

### ఈవీ విడిభాగాల తయారీలోకి

## హిందాల్కో..

### పుణెలో ప్లాంటు

న్యూఢిల్లీ: ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) విడిభాగాల తయారీ విభాగంలోకి ప్రవేశించినట్లు హిందాల్కో వెల్లడించింది. ఇందుకు సంబంధించి పుణెలోని చకాన్‌లో రూ.500 కోట్లతో తేలికపాటి బ్యాటరీ సొల్యూషన్స్ ఉత్పత్తి కోసం తయారీ ప్లాంటును ప్రారంభించింది. ఎంఅండ్ఎం సంస్థకు 10,000 అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్లను కూడా అందించినట్లు కంపెనీ సందర్భంగా తెలిపింది.మహీంద్రాతో కలిసి అభివృద్ధి చేసిన ఈ బ్యాటరీ ఎన్‌క్లోజర్, సాధారణ ఉక్కు డిజైన్లతో పోలిస్తే 40 శాతం తక్కువ బరువు ఉంటుంది. వాహన రేంజి సుమారు 8-10 శాతం మెరుగుపడుతుంది. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకుని దేశీయంగానే అత్యంత నాణ్యమైన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు చకాన్ ప్లాంటు తోడ్పడగలదని హిందాల్కో ఇండస్ట్రీస్ ఎండీ సతీష్ పాయ్ తెలిపారు.




# కడసారి వీడ్కోలు

## పాక్ సరిహద్దులో భావోద్వేగ దృశ్యాలు

న్యూఢిల్లీ: పహల్గాం దాడికి పాల్పడింది ఉగ్రవాదులు. ఆ దాడికి మాకు ఏంసంబంధం అండి? ప్రాణాలు రక్షించుకునేందుకు చికిత్స కోసం వచ్చిన మేం. పాక్ వైపు తరలి పోతున్నాం.ఇంతకాలం మాకు స్థానికులు ఇచ్చే అతిథ్యం మా జీవితాల్లో మరిచిపోలేం. కానీ, గత రెండు రోజులుగా వాళ్లు మాతో సరిగ్గా వ్యవరించడంలేదు" అని కొందరు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు' దాడికి పాల్పడింది ఉగ్రవాదులు. శిక్షించాల్సింది వాళ్లనే. కానీ, ఏం తప్పు చేయని మమ్మల్ని ఎందుకు శిక్షిచడం? అని పాక్ పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాక్‌లో పుట్టడమే మేం చేసిన నేరమా? అంటూ పలువురు భావోద్వేగంగా మాట్లాడుతున్నారు. దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతి చర్చలకు ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నారు.పాక్ నుంచి ప్రతీ నెలా వందల మంది చికిత్స కోసం భారత్‌కు ప్రత్యేక వీసా మీద వస్తుంటారు. ఇందులో వివిధ రకాల జబ్బులు, అనారోగ్య కారణాలతో వచ్చేవాళ్లే ఎక్కువ. మరీ ముఖ్యంగా పసిపిల్లల చికిత్స కోసం భారత్ ఎక్కువ వీసాలు మంజూరు చేస్తుంటుంది.ఇప్పటికే పాక్ పౌరులు భారత్‌ను విడిచిపెట్టిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల సీఎంకు ఫోన్‌లో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, వీలైనంత త్వరగా వాళ్లను గుర్తించి వెనక్కి పంపించేయాలని ఆదేశించారు.ఇదిలా ఉంటే.. పాక్ భారత్‌ల మధ్య ఉద్రికత్తలను తగ్గించడానికి.. దౌత్యానికి తాము సిద్ధమంటూ ఇరాన్ ప్రకటించింది. అదే సమయంలో.. ఐక్యరాజ్య సమితి కూడా సమయమనం పాటించాలని ఇరు దేశాలకు పిలుపు ఇచ్చింది.



# జాతీయం అంతర్జాతీయం

## పాక్ అధికారి వివాదాస్పద సైగలు..

- భారతీయుల పీక కోస్తా అంటూ..



లండన్: పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా పలు దేశాల్లో భారతీయులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో భారతీయులపై పలుచోట్ల కవ్వింపు చర్యలకు దిగుతున్నారు పాకిస్తానీలు. తాజాగా యూకేలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి.. పాక్ చెందిన ఓ అధికారి ఓవరాక్షన్‌కు దిగాడు. పీక కోస్తానంటూ బహిరంగా సైగలు చేశాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోపై భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల ప్రకారం.. పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ భారతీయులు లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం, యూకేలో పాకిస్థాన్ హైకమిషన్‌కు చెందిన కల్నల్ తైమూర్ రహత్ నిరసనలు తెలుపుతున్న ప్రదేశానికి వచ్చారు. అందరూ చూస్తుండగాకల్నల్ తైమూర్ రహత్.. భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్ ఫ్లెక్సీని భారతీయులకు చూపిస్తూ.. పీక కోస్తామంటూ సైగలు చేశాడు. ప్రవాస భారయుతీలను ఉద్దేశించి ఇలా ప్రవర్తించాడు. దీంతో, అక్కడున్న భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇక, పాకిస్థాన్ హైకమిషన్ వద్ద భారతీయులు నిరసనలు తెలుపుతున్న సమయంలో ఆఫీసులో ఉన్న పాక్ అధికారులు భారీ సౌండ్‌తో మ్యూజిక్ వింటున్న శబ్దాలు బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. నిరసనలు వారికి వినిపించకుండా ఉండేందుకే ఇలా చేసినట్టు సమాచారం. లండన్‌లోని పాక్ హైకమిషన్ వద్ద దాదాపు 500 మంది భారతీయులు నిరసనలు చేపట్టినట్టు సమాచారం. మరోవైపు, పహల్గాం దాడి తర్వాత.. ఢిల్లీలోని పాక్ దౌత్య కార్యాలయంలో కేక్ తెచ్చుకుని సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది.

## .గుజరాత్, మహారాష్ట్రలో వేలాది అక్రమ వలసదారుల గుర్తింపు

- 1000 మంది అక్రమ వలసదారులు అదుపులోకి..!
- 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు
- వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు

గాంధీనగర్,ముంబై (ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్, మహారాష్ట్రలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు .జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.





## రక్తం పారిస్తావా.. సింధు జలాల్లో ఒక్కసారి దూకి చూడు!

న్యూఢిల్లీ: సింధు జలాలను ఆపితే అందులో పారిదే రక్తమే అంటూ పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) చీఫ్ బిలావాల్ భుట్టో జర్దారీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్ దీప్ సింగ్ పూరీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.' భుట్టో స్టేట్ మెంట్ విన్నాను. ఒకసారి సింధు జలాల్లో దూకి చూడు. నీళ్లు ఉన్నాయో లేవో తెలుస్తుంది" అంటూ హర్ దీప్ సింగ్ బదులిచ్చారు. ఒక విషయం పబ్లిక్ లో మాట్లాడేముందు ముందు వెనుక చూసుకుని మాట్లాడితే మంచిదని చురకలంటించారు. భుట్టో వ్యాఖ్యల్లో ఎటువంటి గౌరవం లేదని ఆయన మండిపడ్డారు.'పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి కచ్చితంగా పాకిస్తాన్ వైపు నుంచే జరిగింది. మన పొరుగు దేశంగా ఉన్న పాకిస్తాన్ సహకారంతో అది జరిగింది. దానికి ఆ దేశం పూర్తి బాధ్యత వహించాలి. అంతేగానీ దీన్ని ఇంకా పెద్దది చేసుకుని ఏవో ప్రయోజనం వస్తుందని భావించకండి. పాకిస్తాన్ కు సరైన గుణపాఠం చెప్పాలనే చర్యల్లో భాగంగానే ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇది. సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### సింధూ నదిలో పారేది రక్తమే..

ఇక, అంతకుముందు.. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ భారత్‌పై నోర పారేసుకున్నారు. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు.కాగా.. అంతకుముందు పాక్ రక్షణ మంత్రి కూడా ఇదేతరహా ప్రేలాపనలు చేశారు. సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని మరో మంత్రి ఆరోపించారు. ఇక, మన దేశంపై విషం చిమ్ముతూ లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడిన వీడియో బయటికొచ్చింది. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని హాఫీజ్ అందులో బెదిరింపులకు పాల్పడటం గమనార్హం.

## ముంబయి దాడులతో నాకు సంబంధం లేదు

రీతిలో సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. పోలీసులు దాదాపు 8 గంటలు రాణాను విచారించారు. ఈ విచారణలో ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని రాణా పేర్కొన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, తన 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' అనేది చట్టబద్ధమైనదని, దానికి, ఉగ్రవాద కార్యకలాపాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు. అయితే, విచారణకు సహకరించుకుండా తప్పించుకునే రీతిలో సమాధానాలు ఇస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్ అనేది రాణాకు సంబంధించిన ఒక వ్యాపార సంస్థ. ఇక, తహవ్వూర్ రాణాపై త్వర లోనే ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అమెరికాలోని ఇటీవల రాణాను జాతీయ దర్యాప్తుసంస్థ బృందం భారత్‌కు తీసుకొచ్చింది.

## సీమా హైదర్ పాక్ వెళ్లిపోవాల్సిందేనా?

### రాఖీ సావంత్ సంచలన వీడియో

జమ్మూకశ్మీర్‌లోని పహెల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించింది. ముఖ్యంగా 48 గంటల్లో పాకిస్థానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని ఆదేశించింది.పాకిస్తానీలకు వీసాలను రద్దు చేసింది ఈ నేపథ్యంలో 2023లో నేపాల్ ద్వారా అక్రమంగా భారతదేశంలోకి ప్రవేశించి భారతదేశానికి చెందిన ప్రేమికుడు సచిన్ మీనాను యువకుడ్ని పెళ్లి చేసుకుని వార్తల్లో నిలిచిన సీమా హైదర్ మరోసారి చర్చల్లో నిలిచింది. సీమా హైదర్ సోషల్‌మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. సీమా హైదర్ కూడా పాకిస్తాన్ కు తిరిగి వెళ్తారా ఎక్స్‌లో చర్చకు దారి తీసింది. అయితే అనూహ్యంగా ఆమెకు మద్దతుగా వివాదాస్పద నటి రాఖీ సావంత్ స్పందించడం మరింత సంచలనంగా మారింది.పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత సీమా హైదర్ ను పాకిస్తాన్‌కు పంపొద్దు అంటూ రాఖీ సావంత్ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ దాడిలో సీమకు ఏమీ సంబంధంలేదనీ, ఆమె నిర్దోషి అని వ్యాఖ్యానించింది. ఆమె'హిందూస్తాన్ కీ బహు హై' సచిన్‌కీ బీవీ, అంతేకాదు యూపీకి బహు అంటూ ఇలా వాపోయింది. "ఇప్పటికే నలుగురు పిల్లలను కన్న సీమాకు సచిన్‌తో ఒక అమ్మాయి కూడా ఉంది, ఆమెకు వారు భారతి మీనా అని పేరు పెట్టుకున్నారు. సీమా ఒక తల్లి, సచిన్ భార్య, అతని బిడ్డకు తల్లి అని రాఖీ చెప్పింది. సీమా భారతదేశానికి కోడలు కాబట్టి ఆమెకు అన్యాయం జరగ కూడదని,ఆమెను గౌరవించాలి అంటూ వాదించింది. సార్క్ వీసా మినహాయింపు సర్వీస్ కింద ఇచ్చిన వీసాలను రద్దు చేయాలని భారతదేశం నిర్ణయం, పాకిస్తానీ ప్రజలు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని కఠినమైన ఆదేశాలు ఇచ్చిన తర్వాత రాఖీ ఆమెకు సపోర్ట్‌గా ఇన్‌స్టాలో ఒక వీడియోను పోస్ట్ చేసింది. దీంతో నెటిజన్లు పలు రకాలు వ్యాఖ్యానించారు. మరోవైపు తాజా నివేదికల ప్రకారం, సీమాకు భారతదేశంలో నివసించడానికి అనుమతి లభిస్తుందని ఆమె తరపు న్యాయవాది ఏపీ సింగ్ భావిన్నారు, ఎందుకంటే, అతని వాదనల ప్రకారం, సీమ పాకిస్తాన్ పౌరురాలు కాదు.,గ్రేటర్ నోయిడా నివాసి సచిన్ మీనాను వివాహం చేసుకుంది , ఇటీవల ఒక బిడ్డకు కూడా జన్మనిచ్చింది, అలాగే ఆమె పౌరసత్వం భారతీయ భర్తతో ముడిపడి ఉంది కాబట్టి, కేంద్రం ఆదేశాలు ఆమెకు వర్తించే అవకాశాలు లేవని ఆయన వాదిస్తున్నారు.ప్రస్తుతం, సీమా హైదర్ పౌరసత్వం మరియు అక్రమ వలస కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది.కాగా 2023లో నలుగురు బిడ్డల తల్లి అయిన 32 ఏళ్ల సీమా అక్రమంగా భారతదేశంలోకి ప్రవేశించి గ్రేటర్ నోయిడాలోని రబుపురాలో నివసించే 24 ఏళ్ల సచిన్ మీనాను వివాహం చేసుకుంది. తన మొదటి భర్త గులాం హైదర్ వేధింపుల కారణంగానే పాకిస్తాన్‌ను విడిచిపెట్టానని పేర్కొన్న సంగతి తెలిసిందే.

# ఒక్కో సీసీ కెమెరా వెయ్యి మందితో సమానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనంసాక్షి)**



వేములవాడలోని సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో నూతన సీసీ కెమెరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఘా కేంద్రాలను వేములవాడతో పాటు పరిసర ప్రాంతాలు, అన్ని దారులను కలుపుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఒక్కో సీసీ కెమెరా వెయ్యి మందితో సమానమని, కొన్ని ప్రాంతాల్లో 15రోజుల పాటు నిక్షిప్తం చేసే అవకాశం ఉందన్నారు. దొంగతనాలు, మర్డర్లు, సంఘ విద్రోహ చర్యలు తగ్గుముఖం పట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మూడు మసాల క్రితం బాలికను కిడ్నాప్ కాగా సీసీ కెమెరాల ద్వారా మూడు రోజుల్లో కుటుంబ సభ్యులకు బాలికను అప్పగించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోలీసు కుటుంబ పిల్లలకు కలిసి యంగ్ ఇండియా స్కూల్ ఎర్పాటు చేస్తున్నారని, ప్రతినిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. రుద్రంగి పోలీసు స్టేషన్ నిర్మాణం కోసం రూ 2.50కోట్లు మంజూరు చేయడం జరిగిందని, వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్, జిల్లా కేంద్రంలో మహిళా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ రావాల్సిన అవసరం ఉందన్నారు. మోడల్ పోలీస్ స్టేషన్ గురించి అసెంబ్లీ జీరో ఆవర్ లో భద్రత అంశాలపై చర్చించమన్నారు. భవిష్యత్ లో వచ్చే అవకాశం ఉందని, నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే క్యాంప్ కార్యాలయాన్ని డీఎస్పీ కార్యాలయనికి అప్పగించడం జరిగిందన్నారు. ఐజీ రమేష్ రెడ్డి కోరిన వెంటనే భవనం అప్పగించడం జరిగిందని, భవిష్యత్లో ఇతర ఆఫీసులకు వాడుకుందమన్నారు. భవిష్యత్ లో కూడా ఫ్రెండ్లీ పోలీసుకు అర్థం చెప్పేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని, రిసెప్షన్ దగ్గర నుండి అధికారి వరకు స్టేషన్ కు వచ్చిన అందరికీ సౌకర్యాలు కల్పించాలన్నారు. పిటిషన్లు రాయడంలో తప్పులు లేకుండా చూడాలని, పిటిషన్ దారులు చెప్పినట్లే పిర్యాదులు రాయాలి ఎట్టి పరిస్థితుల్లో మార్చవదన్నారు. పాత పద్ధతులను మానుకోవాలి, అంతేగానీ మీకు నచ్చినట్లు రాయకూడదన్నారు. రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉంచేలా చూడాలని, టెంపుల్ సిటీ లు గనుక రాత్రి11:30 గంటల వరకు తెరిచి ఉంచేలా చూడాలని ఆయన కోరారు. దుకాణదారులను పోలీసులు ఇబ్బందులు పెట్టవద్దని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మనం చొరవ తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తమని, ప్రజలు, ప్రముఖులు కూడా కృషి చేయాలన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి కొరకు నిష్టతో, కంకణ బద్ధులమై పని చేస్తున్నాం ఆదివారం శృంగేరీ పీఠంకు వెళ్ళి తుది అనుమతులు తీసుకువస్థాని ఆయన తెలిపారు. పట్టణాన్ని, ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నమని, అభివృద్ధి జరగాలంటే ఇబ్బందులు తప్పవని, అయినప్పటికీ వారికి న్యాయం చేస్తూ ముందుకు వెళ్తున్నమన్నారు. సాగునీటి, త్రాగునీటి రంగంలో రైతన్నలు, నేతన్నలు, శాంతి భద్రతలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నమన్నారు. దేవస్తానం ఆధ్వర్యంలో రూ 12 లక్షలతో 113 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సహకరించిన ఆలయ ఈవో, కమీషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పట్టణ రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి):**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం, గార్ల ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 పై అవహన కల్పించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరబ్రహ్మచారి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్లు బి.విజయ, శారద, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి మండల కేంద్రంలో అవగాహన కల్పించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనం సాక్షి)**



14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం బీబీపేట్, దోమకొండ మండల కేంద్రంలోని రైతువేదిక లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. కామారెడ్డి జిల్లా బీబీపేట్, దోమకొండ మండలంలోని పలువురు రైతులు మాట్లాడుతూ, ధరణీ వలన రైతులు సమస్యలను ఎదుర్కొన్నారని, సమస్యలు ఉత్పన్నమైనవని తెలిపారు. రైతుల సంక్షేమం దృశ్య ప్రభుత్వం భూ భారతి చట్టం సరళీకృతం చేసిందని తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో
# అణిచివేయాలి

**మంథని, (జనంసాక్షి)**



: ఉగ్రవాదులు మన స్ఫూర్తిని దెబ్బతీయడానికి ప్రయత్నించవచ్చు కానీ వారు భారతదేశ ఐక్యతను ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేరని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పహల్గామ్ దాడిలో కోల్పోయిన అమాయక ప్రజల ప్రాణాలను గౌరవించేందుకు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన మార్చ్‌లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఉగ్రవాద చర్యలు, ఇటువంటి సంఘటనల క్రూరత్వాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశం కలిసి నిలుస్తుంది..బలంగా, దృఢంగా, స్థితిస్థాపకంగా అని అన్నారు. అలాగే భారతదేశం మానవత్వానికి కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలన్నారు.

## అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి రిపేర్లు పూర్తి చేయాలి

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్ పల్లి సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. శనివారం ఆయన అడవి సోమనపల్లి బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు స్వర్గీయ పీవీ నర్సింహారావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వంతెన నిర్మించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా రెండు బ్రిడ్జిలు మంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. గత 25 రోజుల క్రితం ఈ అడవి సోమనపల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులు ప్రారం భించి మధ్యలోనే అపివేయడంతో వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందు లు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ డిపోలో నీటి కొరత







**15 రోజులుగా నీటి కోసం కార్మికుల తిప్పలు**

**రెండు ట్యాంకర్ల నీటితో సర్దుబాటు**

**ఆదిలాబాద్, ప్రతినిది, (జనంసాక్షి) :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టీసి డిపోలో ప్రస్తుతం నీటికి కొరత ఏర్పడింది. ఆర్టీసీ డిపోలో ఉన్న రెండు మంచి నీటి బోర్లు చెడిపోవడంతో గత 15 రోజుల నుంచి కార్మికులకు డిపోలో త్రాగెందుకు మంచి నీరు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ డిపోలో ప్రతీరోజూ వందల సంఖ్యలో కార్మికులు తమ విధులను నిర్వర్తిస్తుంటారు. విధులకు వెళ్ళే సమయంలో లేక మధ్యాన్న సమయంలో త్రాగు నీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం ఎండాకాలం నేపథ్యంలో ఎండలు ముదిరి పోతుండడంతో దాహానికి తట్టు కొలేక పోతున్నారు. ప్రస్తుతం డిపోలో ఉన్న మంచి నీటి బోర్లు ఉన్న పళంగా చెడి పోవడం కారణంగా గత 15 రోజుల నుంచి మంచి నీరు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అదికారులు వెంటనే కార్మికుల కోసం ప్రతీరోజూ తాత్కాలికంగా త్రాగు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన రెండు ట్యాంకర్లను ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో కొంత తమ దాహార్తిని తీర్చు కుంటున్నారు. ఈ ట్యాంకర్లు ఇటూ డిపోలో అటూ ఆర్ఎం కార్యాలయంలో ఉదయం సాయంత్రం రెండు పూటలా వచ్చి ప్రస్తుతం నీటిని అందిస్తున్నాయి. అటూ ఆర్ఎం కార్యాలయం ముందు ఉన్న ఆర్టీసీ క్వార్టర్స్ లో 15 రోజుల నుంచి ఇంటి ముందు డ్రంలను పెట్టుకుని నీటిని నింపుకుంటున్నారు. ఇలా రోజూ ట్యాంకర్ల కోసం వేచి చూస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో మంచి నీటి కోసం ఎదురు చూస్తున్నారు.

**త్వరలో కొత్త నీటి మోటారు ఏర్పాటు : ఇంచార్జీ ఆర్ ఎం. ప్రణీత్**

ఎండాకాలం నేపథ్యంలో ఎండలు ముదిరిపోవడం కారణంగా డిపోలో ఉన్న మంచి నీటి మోటార్ మోటారు బోరు పూర్తిగా ఎండి పోవడం జరిగింది. వెంటనే ఇటూ డిపోలో అటూ ఆర్ఎం కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకా క్వార్టర్స్ లలో ఉన్న కార్మికుల కుటుంబాలకు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీ రోజు రెండు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించి రెండు పూటలా నీరు అందిస్తున్నాం. త్వరలోనే కొత్త నీటి మోటారు బోరును తెప్పించి తాగునీటికి ఇబ్బందిలేకుం డా చూడటం జరుగుతుంది. అందుకు హెడ్ ఆఫీస్ అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది.

# మే 20న దేశవ్యాప్త సమ్మె



**గోదావరిఖని (జనంసాక్షి) :**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని, 139వ మేడేను సింగరేణివ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్, ఓసిపిలలో మేడే పతాకాలను ఆవిష్కరించి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించి ర్యాలీలు, సభలు నిర్వహించి ఘనంగా మేడే వేడుకల ను జరుపుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం కొత్తగూడెం ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ నందు ఏఐటియుసి ఆద్వర్యంలో జరిగిన ద్వారా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కుల ను, 44 కార్మిక చట్టాలను కేంద్రం లో ఉన్న బిజేపి ప్రభుత్వం చట్ట సవరణ ద్వారా నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల వల్ల కార్మికులు ఇప్పుడు అనుభవిస్తున్న హక్కులు ఉండవని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సమ్మె హక్కు, బోనస్, వేతనాల పెంపు తదితర సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు పిలుపునిచ్చాయని, కనుక సింగరేణి లో కూడా సమ్మె ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచి కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌పై ప్రజలకు నమ్మకం పోయింది



**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**ఎల్కతుర్తి(భీమదేవరపల్లి) ఏప్రిల్:26(జనం సాక్షి)**

: ఈ నెల 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఅర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాని పార్టీ శ్రేణులతో కలిసి శనివారం నాడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఎల్కతుర్తి రజతోత్సవ సభ వైపు యావత్ దేశం ఎదురు చేస్తోందని అన్నారు. కేసీఅర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేసేందుకే అమలకు వీలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినట్లు దుయ్యబట్టారు. ఆశపడి ఓట్లు వేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 16 నెలల్లోనే రాష్ట్రాన్ని అగం చేసి, దివాళా తీసే స్థాయికి దిగజార్చిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచి పోతారని విమర్శించారు. సభకు వచ్చేవారు క్రమశిక్షణతో సభ ప్రాంగణానికి రావాలన్నారు. వేసవికాలం కావడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం పూటనేను బయల్దేరి సభ ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్యే పల్లె రాజేశ్వరరావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నూతన సాంకేతిక వ్యవస్థను ఉపయోగిం చుకుని నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి, ప్రజలకు పారదర్శకం గాసేవలందించాలనీపెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవికాలంలో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, నకిలీ విత్తనాలపై నిఘా ఏర్పాటు చేయాలనీ నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులకు సూచించారు. శనివారం ఉందయం జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్స్, టెక్ టీమ్ ఆపరేటర్స్ తో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పోలీస్ శాఖలు నూతన అప్లికేషన్స్ వస్తున్నందున నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి కొత్త కొత్త యాప్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. జిల్లాలో నమోదైన ప్రతి కేసును ఆన్లైన్లో సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. నూతన టెక్నాలజీతో తయారుచేసిన సిసిటిఎన్ ఎస్ 2.0 వెర్షన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఎస్పి గారు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా కోర్టు డ్యూటీ అధికారులతో, న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయా లని పేర్కొన్నారు. పోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలి అని అన్నారు.

నారాయణపేట జిల్లాలో 2025 సంవత్సరంలో 9 కేసులలో నేరస్తులకు శిక్ష పడటం జరిగింది. అందులో నాలుగు కేసులలో నేరస్తులకు యావజ్జీవ శిక్ష పడడం జరిగిందని అందుకు గాను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వారిని అభినందించి రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, బాలరాజు, రాజా శేఖర్, భాగ్య లక్ష్మీ రెడ్డి, అశోక్ బాబు, కుర్మయ్య, రాము, ఎస్ ఎం నవీద్, సునీత, నరేష్, రమేష్, ట్రైనీ ఎస్సై లు, ఐటీ కోర్ టీమ్ స్టేషన్ రైటర్స్, టెక్ టీమ్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు ట్రాఫిక్ జామ్.. మరోవైపు దుమ్ము

**కాళేశ్వరం, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. అయితే భారీ వాహనాలు నిత్యం కంకర, మట్టి తో ప్రధాన రహదారి గుండా వెళుతుండడంతో రహదారి కి ఇరుపక్కల ఉన్న స్థానికులు తమ ఇండ్లు మొత్తం దుమ్ముతో నిండి పోతున్నాయని, రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టి నిత్యం రహదారి పై టాంకర్ తో నీటిని చల్లించే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఆలయానికి వచ్చే యాత్రికులు తమ వాహనాలను ప్రధాన రహదారిపై నిలిపి ఆలయానికి వెళుతుండటంతో నిత్యం రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.

పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు, ప్రజలు తమ నిత్య అవసరాల కోసం బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. శనివారం త్రయోదశి సందర్భంగా ఆలయానికి నవగ్రహ పూజల కోసం భక్తులు పోటెత్తగా వారి వాహనాలను ప్రధాన రహదారిపై అడ్డదిడ్డంగా నిలిపివేసి ట్రాఫిక్ జామ్ కు కారణమయ్యారు. ఒక వైపు సంత,

ఒకవైపు వాహనాల నిలుపుదల, మరోవైపు దుమ్ము ధూళి తో స్థానికుల అవస్థ శనివారం వర్ణనాతీతంగా మారింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆలయానికి వచ్చే యాత్రికులకు వాహనాల పార్కింగ్ స్థలం చూపించాలని, అలాగే రహదారుల వెంబడి నీటిని చల్లించాలని ప్రజల కోరుతున్నారు.

# ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్‌లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్‌లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్‌రైజర్స్‌తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్‌ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్‌లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్‌తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్‌కు టీ20 వరల్డ్‌కప్ అందించిన భారత తొలి కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్‌లో చెన్నైకు కెప్టెన్‌గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్ కెరీర్‌లో 273 మ్యాచ్‌లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్‌తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్‌ను ఎస్ఆర్‌హెచ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్‌తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఆమెతో ప్రేమలో లేను..!

అలాంటప్పుడు రిలేషన్‌షిప్‌లో ఉండేంత తీరిక నాకు లేదు. క్రికెట్ తోనే నాకు పొద్దు పోతోంది. సో.. వదంతులకు ఇకనైనా ముగింపు పలకండి' అని గిల్ వెల్లడించాడు. ఈమధ్యే బాలీవుడ్ నటి అవ్‌నీత్ కౌర్‌తో గిల్ ప్రేమాయాణం నడుపుతున్నాడనే వార్తలు వైరలయ్యాయి. ఈ నేపథ్యంలో తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి అందరికీ స్పష్టత ఇవ్వాలనుకున్నాడీ టీమిండియా స్టార్.

భారత జట్టు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన ఆటతోనే కాదు డేటింగ్ రూమర్స్‌తోనూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటాడు. గత కొన్ని రోజులుగా ఈ యంగ్‌స్టర్ మాజీ క్రికెటర్ కూతురుతో, బాలీవుడ్ నటితో లవ్ ట్రాక్ నడుపుతున్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. సచిన్ టెండూల్కర్ కూతురు సారాతో, నటి సైఫ్ అలీ ఖాన్‌తో ప్రేమలో ఉన్నాడనే వదంతులతో విసిగిపోయిన గిల్.. తన లవ్ లైఫ్ గురించి వస్తున్న అపోహలపై స్పందించాడు. తాను మూడేళ్లుగా సింగిల్‌గానే ఉన్నానని.. ఎవరితోనూ ప్రేమలో లేనని కుండబద్ధలు కొట్టాడు. నేను ఎవరినీ లవ్ చేయడం లేదు. మూడేళ్లుగా సింగిల్‌గానే ఉంటున్నా. అయినా సరే.. కొందరితో నేను డేటింగ్ చేస్తున్నట్టు కథనాలు ప్రచారం చేస్తున్నారు. నేను జీవితంలో ఒక్కసారి కూడా కలవని వ్యక్తులతో నాకు సంబంధం అంటగడుతున్నారు.

# వారికంటే ఐపీఎల్లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ భత్యమే ఎక్కువ

**సునీల్ గావస్కర్**



భారత జట్టుకు ఎంపిక కావాలంటే ఇప్పుడు సులువైన మార్గం ఐపీఎల్. ఒకప్పుడు దేశవాళీ క్రికెట్లో మంచి ఆటతీరు కనబరిస్తే దక్కున అవకాశాలు వచ్చేవి. ఇప్పుడైతే ఐపీఎల్లో నిలకడగా ఆడుతు న్నాడా? లేదా? అనేది మేనేజ్మెంట్ చూస్తుందనడంలో సందేహం లేదు. అలాగని రంజీల్లో ఆడేవారికి విలువ లేదా? అంటే ఉంది కానీ ఐపీఎల్‌తో పోలిస్తే అవకాశాలపరంగానే కాకుండా జీతభత్యాల్లోనూ వ్యత్యాసం ఉందనేది మాజీ క్రికెటర్ల అభిప్రాయం. ఈ అంశంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తన విశ్లేషణను వెల్లడించాడు. "పెద్దగా పరిచయం లేని క్రికెటర్ కూడా ఐపీఎల్లో లో ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడినా చాలు గొప్ప గౌరవం అందుకొంటాడు. అదే జాతీయ చాంపియన్ షిప్ రంజీ ట్రోఫీలో ఎంత రాణించినా కనీసం హెడ్లైన్స్ లోనూ కనిపించదు. ఐపీఎల్లో అలా కాదు. ఇప్పటికే ఎన్నో సందర్భాలను మనం చూశాం. సీజన్లో ఒకటి లేదా రెండు మ్యాచుల్లో దూకుడుగా ఆడితే అతడి పేరు మారుమోగిపోతుంది. కెరీర్ మొత్తం రంజీ ట్రోఫీ ఆడినా అది సాధ్యం కాదు. ఐపీఎల్ కున్న భారీ ఆదరణే దీనికి కారణం. బ్రాడ్కాస్టురంగానూ స్పాన్సర్షిప్ హక్కులు రూ. కోట్లలో ఉంటాయి.

ఐపీఎల్ కంటే ఎక్కువగా దేశవాళీలో ఆడే వారికి ఇది పెద్దగా రుచించని వాస్తవం. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ సీజన్లు అన్నీ కలిపి ఆడినా.. ఐపీఎల్లో అన్‌క్యాప్డ్ ప్లేయరు వచ్చే కనీస మొత్తం రూ.30 లక్షలకు దరిదాపుల్లో ఉండదు. ఈ అసమానతను తగ్గించాల్సిన అవసరం బీసీసీఐతోపాటు అన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులపై ఉంది. ఇప్పటికే ముంబయి తమ రంజీ ప్లేయర్లకు బీసీసీఐతో సమానంగా చెల్లింపులు చేస్తోంది" అని గావస్కర్ వెల్లడించాడు.

ప్రస్తుతం స్టార్లుగా మారిన బుమ్రా, హార్దిక్, సిరాజ్, యశస్వి, కేఎల్ రాహుల్, చాహల్.. ఇలా చాలామంది జాతీయజట్టుకు ఎంపికైన వారే. తాజాగా 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్కు ప్రాతినిధ్యం వహిస్తూ రూ.1.1 కోట్ల ప్యాకేజీని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్స్ 59 మందితో భారతబృందం

భారతదేశం 2025 మే 27 నుండి 31 వరకు దక్షిణ కొరియాలోని గుమిలో జరిగే ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ 2025 కోసం 59 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించింది. ఈ జట్టులో కొచ్చిలో ఇటీవల ముగిసిన ఫెడరేషన్ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అథ్లెట్లు చోటు దక్కించుకున్నారు. అయితే, డబుల్ ఒలింపిక్ పతక విజేత మరియు జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా ఈ ఈవెంట్‌ను విడిచిపెడతారని నివేదికలు తెలిపాయి, ఇది అంచనాలకు అనుగుణంగా ఉంది. నీరజ్ ఈ సీజన్‌లో డైమం డ్ లీగ్ మీటింగ్స్, సెప్టెంబర్‌లో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్స్, మే 24న బెంగళూరులో తాను నిర్వహిస్తున్న క్లాసిక్పై దృష్టి సారించనున్నారు. చోప్రా చివరిసారిగా 2017లో భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా చాంపియన్ షిప్స్‌లో పాల్గొని బంగారు పతకం సాధించారు.

**పురుషులు:** అనిమేష్ కుజూర్ (200మీ), అవినాష్ సాబుల్ (3000మీ స్టీపుల్‌చేస్), గుల్వీర్ సింగ్ (5000మీ, 10000మీ), ప్రవీణ్ చిత్రవెల్ (ట్రిపుల్ జంప్), తేజస్విన్ శంకర్ (డెకాథ్లాన్), సచిన్ యాదవ్ మరియు యాస్వీర్ సింగ్ (జావెలిన్ త్రో) వంటి అథ్లెట్లు జట్టులో ఉన్నారు.

**మహిళలు:** జ్యోతి యర్రాజీ (100మీ హర్డిల్స్), పరుల్ చౌదరి (3000మీ స్టీపుల్‌చేస్), అన్ను రాణి (జావెలిన్ త్రో), శైలీ సింగ్ (లాంగ్ జంప్), సంజీవని జాదవ్ (5000మీ, 10000మీ) వంటి వారు జట్టులో చోటు దక్కించుకున్నారు.



## పాకిస్థాన్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దు

భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నాడు. పాకిస్థాన్‌తో అన్ని క్రికెట్ సంబంధాలను భారత్ తెంచుకోవాలని తేల్చి చెప్పాడు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదన్న గంగూలీ, ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని పేర్కొన్నాడు. ఈ అంశంలో భారత్ తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకుంటుంది భారత్. క్రీడల్లోనూ అదే పంథా కొనసాగుతోంది. ఇటీవల బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీసులను ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేశారు. చివరగా 2008లో టీమ్ ఇండియా పాకిస్థాన్‌కు వెళ్లింది. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక్ష సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. పాక్ క్రికెటర్ డానిష్ కనేరియా స్పందించి ఆ దేశ తీరును ఎండగట్టాడు. అయితే అతడు మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్‌పై అవాకులు చవాకులు పేల్చారు. టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలు చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు.

# కిశోర్‌కు మంచి భవిష్యత్ ఉంది

**ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి**



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు. గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. "కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లెట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు," అని వెట్టోరీ పేర్కొన్నాడు. ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. "అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను." అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది. అతడు 8 మ్యాచుల్లో 12 వికెట్లు తీశాడు. హైదరా బాద్ జట్టు స్పిన్ విభాగం.. ఈ సీజన్‌లో ఇప్పటివరకు అంతగా రాణించ లేదు. ఓవర్సీస్ లెగ్ స్పిన్నర్ ఆడం జంపా గాయం వల్ల తప్పుకోవాల్సి వచ్చింది. రాహుల్ చాహర్ కేవల ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఏడు మ్యాచులో ఐదు వికెట్లు మాత్రమే తీశాడు. మొత్తంగా 9 మ్యాచుల్లో మూడు విజయాలు అందుకుంది. తమ నెక్స్ట్ మ్యాచును నరేంద్ర మోదీ స్టేడియంలో మే2న గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది.

# రాణించిన మాక్సిమమ్



మార్క్ అలెన్ షెఫీల్డ్‌లోని క్రూసిబుల్ థియేటర్‌లో జరిగిన వరల్డ్ స్నూకర్ చాంపియన్‌షిప్ 2025లో క్రిస్ వాకెలిన్‌తో రెండవ రౌండ్ మ్యాచ్‌లో 13వ ఫ్రేమ్‌లో అద్భుతమైన మాక్సిమమ్ 147 బ్రేక్ సాధించాడు. ఇది క్రూసిబుల్ చరిత్రలో 15వ మాక్సిమమ్ బ్రేక్ మరియు 2023 ఫైనల్‌లో మార్క్ సెల్బీ తర్వాత మొదటిది. అలెన్ ట్రిపుల్ క్రౌన్ ఈవెంట్‌లన్నింటిలో (వరల్డ్ చాంపియన్‌షిప్, యూకే చాంపియన్‌షిప్, మాస్టర్స్) మాక్సిమమ్ బ్రేక్‌లు సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.

అయితే, ఈ ఘనత సాధించినప్పటికీ, అలెన్ మ్యాచ్‌లో 13-6 తేడాతో వాకెలిన్ చేతిలో ఓడిపోయాడు. వాకెలిన్ మొదటి సెషన్‌ను 6-2తో, రెండవ సెషన్‌లో 10-2తో ఆధిక్యంలో ఉన్నాడు. అలెన్ రెండవ సెషన్‌లో మూడు ఫ్రేమ్‌లలో ఒక్క బంతిని కూడా పాట్ చేయలేకపోయాడు, కానీ ఇంటర్వెల్ తర్వాత 147 బ్రేక్‌తో సంచలనం సృష్టించాడు. వాకెలిన్, మాజీ వరల్డ్ చాంపియన్ నీల్ రాబర్ట్‌సన్‌ను మొదటి రౌండ్‌లో ఓడించిన ఊపులో, అద్భుతమైన షాట్‌లతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు.

ఈ మాక్సిమమ్ బ్రేక్‌తో అలెన్ యు.40,000 బహుమతి మరియు హై బ్రేక్ ప్రైజ్‌లో యు.15,000 వాటాను జాక్సన్ పేజ్‌తో పంచుకున్నాడు. అలాగే, ఒక అభిమాని సెషన్ లాటరీలో యు. 25,000 గెలుచుకున్నాడు. అయినప్పటికీ, అలెన్ తన పేలవమైన ప్రదర్శనపై నిరాశ వ్యక్తం చేస్తూ, "నేను 147 సాధించడం కంటే ఎక్కువ 30లు చేసి మ్యాచ్‌లో ఉండాలని కోరుకున్నాను" అని అన్నాడు.

# అభిషేక్ ఫీల్డింగ్‌లో అదరగొడుతున్నాడు

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ.. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయితే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొచ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు. తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకంగా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్‌లోకి తీసుకొచ్చాడు. ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకున్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్‌లో నిలబడి ఈ క్యాచులను అందుకున్నాడు. తద్వారా ఐపీఎల్‌లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్‌గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫిషియన్సీ 71 శాతం ఉండగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమనార్హం. అంతకుముందు ఏబీ డివిలియర్స్ (ఢిల్లీ క్యాపిటల్స్, జొహన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూరు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకున్నారు. సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభిషేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. "అతడు తన క్యాచులతో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చెప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. కానీ అతడు ఎంతో జాగ్రత్తగా వాటిని ఒడిసిపట్టుకున్నాడు." అని అన్నాడు.

# లండన్‌లో ఘనంగా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు





- గులాబీ జెండా - కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ కు శ్రీరామరక్ష
- ఏన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి

**లండన్ ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**

బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా లండన్‌లో ఏన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ జెండా పండుగ నిరవహించి, అమరవీరులకు, జయశంకర్ సర్ ని స్మరించుకొని నివాళుర్పించి, ఎన్నారైలంతా జై తెలంగాణ.. జై బీఆర్ఎస్.. జై కెసిఆర్... జై జై కెసిఆర్ నినాదాలతో మార్మోగించారు. అనంతరం కేక్ కట్ చేసి బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సర సిల్వర్ జూబ్లీ సందర్భంగా క్షేత్రస్థాయిలో , ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు ఏన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి , పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కెసిఆర్ నాయకత్వమే మనకు శ్రీరామా రక్షా అని నవీన్ రెడ్డి తెలిపారు. చారిత్రాత్మక రజతోత్సవ సభకు ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఏన్నారై బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి గొట్టెముక్కల కోరారు. నాటి ఉద్యమం నుండి నేటి వరకు లండన్ నుండి ప్రత్యేక కార్యాచరణతో అనుక్షణం పార్టీ వెంట ఉన్నామని, అవకాశం కలిపించిన కెసిఆర్‌కి, కేటీఆర్‌కి ఇతర పార్టీ పెద్దలకు ఉపాధ్యక్షుడు సత్యమూర్తి చిలుముల కృతతలు తెలిపారు.

కెసిఆర్ సందేశం కోసం ప్రపంచవ్యాప్త ఎన్నారైలంతా వేచి చూస్తున్నారని, వారి పిలుపునందుకొని మరింత నూతన ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని ఉపాధ్యక్షుడు రవి రేతినేని తెలిపారు.

25 సంవత్సరాల గులాబీ పండగ వేళ అన్ని సందర్భాల్లో పార్టీ వెంట ఉన్న ప్రతీ కార్యకర్తలకు, అలాగే లండన్‌లో మమ్మల్ని ప్రోత్సహించి నడిపించిన ఏన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపకధ్యక్షుడు అనిల్ కూర్మాచలంకి , ప్రతీ ఎన్నారై బీఆర్ఎస్ బాధ్యులకు ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీ.ఆర్.యస్ సెల్ యూకే అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి నవాపేట్, గొట్టిముక్కుల సతీష్ రెడ్డి, సత్యమూర్తి చిలుముల,రవి కుమార్ రేటినేని, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల,అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ గణేష్ కుప్పాల, కార్యదర్శి సురేష్ గోపతి,కార్యదర్శి - ఐటీ, మీడియా, పీఆర్ రవి ప్రదీప్ పులుసు, కోశాధికారి సురేష్ బుడగం, కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్ రమేష్ ఇస్సంపల్లి, లండన్ ఇంచార్జ్ సత్యపాల్ రెడ్డి పింగలి, సంయుక్త కార్యదర్శులు నవీన్ మాదిరెడ్డి, రామకృష్ణ కలకుంట్ల, కార్యదర్శి - యూత్ వింగ్ ప్రశాంత్ మామిడాల, సోషల్ మీడియా, మెంబర్షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు, ముఖ్య సభ్యులు పవన్ కళ్యాణ్, సంతోష్, ఉదయ్, అజయ్ రావు గంద్ర హాజరైన వారిలో వున్నారు.

# మళ్లీ కేసీఆరే సీఎం



## జాతీయ పార్టీలని నమ్మితే తెలంగాణ అదోగతే

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైపల్యం
- నేటి సభకు ఉమ్మడి జిల్లా నుంచి వేలాది మంది తరలింపు
- జనం సాక్షి ప్రతేక ఇంటర్వ్యూలో బిఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనంసాక్షి :**

తెలంగాణ చరిత్రలో వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభ చరిత్రలో చిర స్తాయి గా నిలుస్తుందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభిప్రాయం వెలిబుచ్చారు. గత రెండు నెలలుగా సభ విజయవంతం కోసం ఉమ్మడి జిల్లాలో పర్యటిచారు. పార్టీ శ్రేణులు, ద్వితీయ, స్తాయి నాయకులని సన్నద్ధం చేశారు. సభా ఏర్పాట్లు, జన సమీకరణ, రూట్ మ్యాప్ తదితరుల ఏర్పాట్ల పై శనివారం జనం సాక్షి ప్రతినిధితో మాట్లాడారు. ఆదివారం ఉదయం ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలు ప్రశత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలు ద్వారా సభకు బయలు దేరుతాయాని చెప్పారు. నియోజకవర్గం వారీగా బస్సులు ఏర్పాటుతో పాటు రూట్ మ్యాప్ అందించామని భాద్యులు దాన్ని అనుసరించాలని కోరారు. లక్షాలాది మందితో నిర్వహిస్తోన్న ఈ సభ రాష్ట్ర చరిత్రలో కలికుతురాయిగా నిలుస్తుందన్నారు

### కెసిఆర్ ప్రసంగం కోసం తెలంగాణ సమాజం ఎదుర చూస్తోంది..

తెలంగాణ కోసమే పుట్టితే రక్తపు బొట్టు చిందించకుండా తెలంగాణ సాధించినమరో గాంధీ కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఏడాదిన్నర తర్వాత పార్టీ నిర్వహిస్తున్న ఈ సభ లో అధినేత మెసేజ్ కోసం యావత్ తెలంగాణ సమాజం ఎదురు చూస్తుందన్నారు.. పదేళ్ల పాలనలో 28 రాష్ట్రాలలో తెలంగాణని అగ్రగామిగా నిలబెట్టారన్నారు.. తెలంగాణ ఆస్థిత్వాన్ని కాపాడిన ఘనత కెసిఆర్‌దే అని పేర్కొన్నారు..తెలంగాణపై చెరగని ముద్ర కెసిఆర్ సొంతం అన్నారు. కెసిఆర్ జ్ఞాపకాలు ని ఎవరు చేరిపివేయలేరని ఆయన స్పష్టం చేశాను..

### కాంగ్రెస్ అసమర్ధ పాలన

ఏడాదిన్నారా కాలంలో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రవిచంద్ర ఆరోపించారు. ఆరు గారంటీ లలో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.. అంతరాయం లేకుండా కరంట్ అందించారాని గుర్తు చేసుకున్నారు. జల వనరులు సైతం ఇంకి పోతున్నాయని దీంతో రైతన్న అష్ట కష్టాలు పడుతున్నారని ధ్వజమెత్తారు.

### మళ్ళీ కెసిఆరే సీఎం

ఎపుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్‌ని ముఖ్యమంత్రిగా చేసేందుకు జనం సిద్ధంగా ఉన్నారని రవిచంద్ర తెలిపారు. రైతులు విద్యార్థులు కార్మికులు ఉద్యోగాలుతో పాటు అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ ని మళ్ళీ సీఎంగా చూడాలని కోరుకుంటన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్‌ని మలుపు తిప్పే ఈ సభకు జనం పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు..

# పచ్చదనం, జీవవైవిధ్యం పునరుద్ధరణకు సిద్ధం

- పర్యావరణ అనుకూల కార్యక్రమాలను కాంగ్రెస్ సర్కారు ప్రోత్సహిస్తోంది
- భారత్ సమ్మిట్‌లో అసిలరేటింగ్ క్లైమెట్ జస్టిస్‌పై మంత్రి కొండా సురేఖ
- ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి జ్ఞాపిక అందజేత




**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**

పర్యావరణ సవాళ్లను భారత్ కూడా ఎదుర్కొంటోందని, ఈ విషయంలో వేగంగా, న్యాయంగా వ్యవహరించకపోతే మనం చాలా నష్టపోతామని మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్ 2025కి హాజరై 'ఆసిలరేటింగ్ క్లైమేట్ జస్టిస్' గురించి ప్రసంగించిన ఆమె.. స్టాళ్లను సందర్శించి తెలంగాణ కళను, కళాకారులను ప్రోత్సహించారు. పలువురు హస్తకళా స్టాల్ నిర్వాహకుల వద్దకి వెళ్లి స్వయంగా మంత్రి సురేఖ కొనుగోలు చేశారు. వివిధ గ్లోబల్ లీడర్స్‌తో సమావేశమై ప్రపంచస్థాయి చర్చల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం భారత్‌కు, ప్రపంచ దేశాలకు చాలా అత్యవసరమని, ఇది సైద్ధాంతిక ఆలోచన మాత్రమే కాదు, ఇదొక సజీవ వాస్తవికత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే మార్గంలో వెళ్తున్నట్టు, తెలంగాణలో పచ్చదనం జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం 273 కోట్లకు పైగా మొక్కలు నాటినట్టు తెలిపారు. సౌరశక్తిని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించామన్నారు. అడవుల్లో ఉండే గిరిజనలకు స్థిరమైన వనరుల నిర్వహణలో సమాజ హక్కులు, శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. వాతావరణ న్యాయాన్ని వేగవంతం చేయడం ప్రభుత్వాల పని మాత్రమే కాదు, దీనికి విద్యావేత్తలు, పరిశ్రమలు, యువత, పౌర సమాజం క్షేత్రస్థాయిలోని సంఘాల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ మంచి సమావేశం ఆ సమిష్టి స్ఫూర్తికి కేంద్ర బిందువు అవుతుందని విశ్వసిస్తున్నట్టు తెలిపారు.

### రాహుల్‌కు జ్ఞాపిక

భారత్ సమ్మిట్ గ్లోబల్ జస్టిస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఎల్ఓపీ రాహుల్ గాంధీకి ప్రత్యేక జ్ఞాపికను మంత్రి సురేఖ అందజేశారు. సంతోషంగా స్వీకరించిన రాహుల్.. థ్యాంక్యూ అంటూ బుద్ధుడి ప్రతిమను అందుకున్నారు. గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్‌లో నిర్వహించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నామని మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
27 ఏప్రిల్ 2025

# సీఎం రేవంత్ రెడ్డి పట్టుదల తెలంగాణకు వరం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి
- జపాన్ పర్యటనలో ఒసాకాలో వరల్డ్ ఎక్స్ పో సందర్శించిన చిన్నారెడ్డి, గోపి






హైదరాబాద్ (జనంసాక్షి) : సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదల తెలంగాణకు వరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి అన్నారు. జపాన్ దేశం ఒసాకాలోని వరల్డ్ ఎక్స్‌పో 2025లో ఇండియన్ పెవిలియన్‌ను చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి శనివారం సందర్శించారు. చిన్నారెడ్డిని ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో, ఫుడ్ అండ్ బెవరేజెస్ యూనిట్ ఫంక్షనల్ ఆఫీసర్ డాక్టర్ గరిమా మిట్టల్ ఘనంగా స్వాగతం పలికారు. పెవిలియన్‌లో భారత దేశంలోని విభిన్న సాంస్కృతిక వారసత్వం, సాంప్రదాయ హస్తకళలు, ఇస్రో అంతరిక్ష కార్యక్రమం, భారత దేశంలోని ఆధునిక ఆవిష్కరణల గురించి అధికారులు చిన్నారెడ్డికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పట్టుదల, అంతర్జాతీయ అవగాహన, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతీయ గొప్పదనాన్ని ఈ ప్రపంచ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం వంటి అంశాలను చిన్నారెడ్డికి గరీమా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తున్నారని, నిధుల సమీకరణకు ప్రపంచ వేదికలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

# మాజీ ఈఎన్‌సీ హరిరాం ఇంట్లో ఏసీబీ సోదాలు

- భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి
- మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు



హైదరాబాద్, ఏప్రిల్26 (జనంసాక్షి) : తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు-14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

# మహారాష్ట్రలో 5వేలమంది పాకిస్థానీలు

- రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ వెల్లడి

ముంబై, ఏప్రిల్26 (జనంసాక్షి) : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే, మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఇందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు. రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యి మంది ఉన్నారు. వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారని మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడించారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్‌లోనే ఉంటు-న్నారని అన్నారు. కొందరు వివాహం చేసుకోగా.. మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన వారు ఏప్రిల్ 27లోగా వెళ్లిపోవాలని సూచించామని యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటుందన్నారు. ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందని పేర్కొన్న భారత్.. మన దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

# వివాహేతర సంబంధంతో చిన్నారి హత్య

చెన్నై, ఏప్రిల్26 (జనంసాక్షి) : వివాహేతర సంబంధానికి అడ్డం వస్తోందని ఆగ్రహించిన ఓ తల్లి, ఆమె ముగ్గురు ప్రియులు రెండున్నరేళ్ల బాలికపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా చిన్నారికి మద్యం తాగించి పడుకోబెట్టేందుకు యత్నించారు. దెబ్బలకు తాళలేక ఆ చిన్నారి మృతి చెందింది. తమిళనాడు తిరునల్వేలి జిల్లాలో జరిగిన ఈ ఘోరానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... దిసైవినై ద్వారంబట్టు ప్రాంతంలో శరత్, బృంద (25) అనే భార్యాభర్తలు నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు నాలుగేళ్ల క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీరికి దర్శిని (2) అనే కుమార్తె ఉంది. శరత్ కోవైలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బృంద కొంతమంది యువకులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి లింగసెల్వం, ముత్తుచుదర్, బెంజమిన్ అనే ముగ్గురు యువకులు బృందాను, ఆమె కుమార్తె దర్శినిని వాళతొట్టమ్ అనే ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఆ తర్వాత దర్శినిని రోడ్డు పక్కనే కూర్చోబెట్టి బృందాతో గడిపేందుకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఏడుస్తుండడంతో. తమకు అంతరాయం కలిగిస్తుందని ఆగ్రహించిన ముగ్గురు యువకులు, బృంద కలిసి ఆ చిన్నారి చేత బలవంతంగా మద్యం తాగించగా, కొద్దిసేపటికే ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. ఇంత జరిగినా ఏ మాత్రం దిగులు చెందని బృంద మరుసటి రోజు తన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందినట్లు నాటకమాడింది. భర్త, కుటుంబీకులు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాను, ఆమె సన్నిహితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు గుట్టురట్టయ్యింది. దీంతో ఆ నలుగురినీ పోలీసులు అరెస్టు చేశారు.

# చిన్నారిని చంపి..తల్లిపై సామూహిక అత్యాచారం

చండీగఢ్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) : రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. మంగళ వారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు. బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్ప లోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్‌ఐ యశ్‌వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# కాశ్మీర్ ఘటనతో ఆగిన పెళ్లి బాజా

- రాజస్థాన్ యువకుడితో పాక్ అమ్మాయిపెళ్లి
- తిరిగి పంపించిన సైన్యం

జయపుర, ఏప్రిల్26 (జనంసాక్షి) : భారత్- పాక్ సంబంధాలు బాగా దెబ్బ తిన్న ఈ నేపథ్యంలో.. ఓ యువకుడి పెళ్లి అర్థాంతంగా ఆగిపోయింది. బరాత్‌తో పాక్‌లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న వరుడికి సైన్యం షాక్ ఇచ్చింది. పెళ్లీ లేదు.. గిల్లీ లేదు పొమ్మంటూ వెనక్కు పంపేసింది. ఈ సంఘటన రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన సైన్‌తాన్ సింగ్ జీవితంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజస్తాన్‌లోని బార్మర్‌కు చెందిన 25 ఏళ్ల సైన్‌తాన్ సింగ్‌కు పాకిస్తాన్, సింధు ప్రావిన్స్‌లోని అమర్ కోట్ జిల్లాకు చెందిన కేశర్ కన్వర్ అనే యువతితో నాలుగేళ్ల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నిశ్చితార్థం కూడా పూర్తయింది. పాకిస్తాన్ వెళ్లడానికి వీసాలు అ÷-లపై చేసి, క్లియరెన్స్ రావడానికి మూడు సంవత్సరాలు పట్టింది. ఫిబ్రవరి 18వ తేదీన వీసా క్లియరెన్స్ వచ్చింది. దీంతో ఏప్రిల్ 30వ తేదీన పెళ్లి ఫిక్స్ అయింది. గురువారం పెళ్లి బంధుజనం బరాత్‌తో వాఘా బార్డర్ దగ్గరకు చేరుకున్నారు. అయితే, సైనికాధికారులు వారిని పాకిస్తాన్‌లోకి వెళ్లనివ్వలేదు. ఎంత బతిమలాడినా ఒప్పుకోలేదు. వెనక్కు తిప్పి పంపేశారు. దీంతో వరుడు షాక్ తిన్నాడు. నాలుగేళ్ల ఎదురు చూపులకు బ్రేక్ పడటంతో కన్నీళ్లు పెట్టు-కున్నాడు. సైన్‌తాన్ సింగ్ మాట్లాడుతూ.. ' మేము ఈ పెళ్లి కోసం నాలుగేళ్లు ఎదురు చూశాం. అన్ని లీగల్ పద్ధతుల్ని ఫాలో అయ్యాము. అయినా ఇప్పుడిలా జరిగింది. అంతా ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. తర్వాత ఏం జరుగుతుందో అర్థం కావటం లేదు. ఏం చేయాలో కూడా అర్థం కావటం లేదు' అంటూ బాధపడ్డాడు.

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా?

- మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ?
- డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్



హైదరాబాద్, ఏప్రిల్26 (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్‌ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు-అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించలేదు అని డీజీపీని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలోఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరినీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతోపాటు హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, ఏప్రిల్26 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు-వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద రవి యాదవ్ చూపిస్తున్న ప్రేమ, ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నానని కవిత పేర్కొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

- మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించిన చంద్రబాబు



శ్రీకాకుళం, ఏప్రిల్ 26 (జనంసాక్షి) : మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్టు-నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్ల సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29శాతం అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు-చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టు-కున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు- ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కవ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటు-ంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటు-ంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.







Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370